జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 15 సంచిక 99 విశాఖపట్నం శుక్రవారం 24 డిసెంబరు 2021 8 పేజీలు వెల : 5.00


## ఆవులను పెంచటానికి..

# ప్రభుత్వం గర్వపడుతుంది

## బెనారస్‌లో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు!



ఉత్తరప్రదేశ్: త్వరలో ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌లో ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆవులను పెంచడానికి గర్వపడుతుందని, మరికొందరు అదే పాపంగా భావిస్తున్నారని అన్నారు. గురువారం ప్రధానమంత్రి మోడీ వారణాసి పర్యటనలో భాగంగా రూ.870.16 కోట్లకు పైగా వ్యయంతో 22 అభివృద్ధి ప్రాజెక్టలను ప్రారంభించారు. వారణాసిలోని కారి?యాన్స్‌లో రూ.1,225.51 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. 'మహాదేవ్'ని స్మరించుకుంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ప్రారంభించారు. వారణాసి రైతులు, పశువుల పెంపకందారులకు ఈ రోజు గొప్ప రోజు అని ప్రధాని మోడీ అన్నారు. రూ.2,100 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులను ప్రధానమంత్రి వారణాసి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ మాజీ ప్రధాని చౌదరి చరణ్‌సింగ్‌ను కూడా గుర్తు చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఇఆవు, పేడ డబ్బు గురించి మాట్లాడటాన్ని కొందరు నేరం చేశారని మోడీ అన్నారు. ఆవు కొంతమందికి నేరం కావచ్చు, మనకు ఆవు తల్లి. ఆవును ఎగతాళి చేసే వ్యక్తులు దేశంలోని 8 కోట్ల మంది ప్రజల జీవనోపాధి ఈ పశుసంపద (మిగతా 2లో..)

# అందరికీ సంక్షేమ ఫలాలు..



## ప్రొద్దుటూరు బహిరంగ సభలో సీఎం జగన్



కడప: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లాలో పర్యటిస్తున్నారు. ప్రొద్దుటూరులో రూ. 515. 90 కోట్లతో మొత్తం 8 అభివృద్ధి పనులకు సీఎం జగన్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. .వైఎస్సార్ కడప జిల్లా తనను గుండెల్లో పెట్టుకొని చూసుకుందన్నారు. ప్రొద్దుటూరులో 30 నెలల కాలంలో లబ్దిదారులకు రూ. 320 కోట్ల నగదు బదిలీ చేసినట్లు వెల్లడించారు. కోర్టు కేసులను పరిష్కరించుకుని ఇళ్ల నిర్మాణం వేగవంతం చేశామని, ప్రొద్దుటూరులో ఇళ్ల స్థలాల కోసం రూ. 200 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 22, 212 మంది అక్కాచెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రొద్దుటూరులో తాగునీటి పైప్‌లన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. మంచి నీటి సౌకర్యం కోసం రూ.119 కోట్లతో 171 కిలోమీటర్ల పొడవైన అధునాతన కొత్త పైపులైన్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నామని పేర్కొన్నారు. అయిదు ప్రధాన మురికి కాల్వల పనులకు రూ. 163 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. (మిగతా 2లో..)

## దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఒమిక్రాన్ కేసులు..




ఢిల్లీ: దేశంలో ఒమిక్రాన్ కేసులు నానాటికీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. కొత్త వేరియంట్ వేళ రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే కఠిన నిబంధనలు అమలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మరోవైపు, ఒమిక్రాన్ భయంతో రాష్ట్రాలు ఆంక్షల బాట పడుతున్నాయి. క్రిస్మస్, న్యూఇయర్ వేడుకలపై ఆంక్షలు విధిస్తున్నారు అధికారులు. దేశంలో కరోనా పరిస్థితులు, ఒమిక్రాన్‌పై కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు పలు సూచనలు చేశారు. పాజిటివిటీ రేటు ఎక్కువగా ఉన్న జిల్లాలపై (మిగతా 2లో..)

## పంజాబ్ కోర్టులో బాంబ్ బ్లాస్ట్.. ఇద్దరు దుర్మరణం



చండీగఢ్: పంజాబ్‌లోని లుధియానాలో ఉన్న జిల్లా కోర్టు క్లాంప్లెక్స్‌లో బాంబ్ బ్లాస్ట్ జరిగింది. గురువారం మధ్యాహ్నం 12:22 గంటల సమయంలో ఈ పేలుడులో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. కాగా నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. కోర్టు కాంప్లెక్స్‌లో ఉన్న రెండవ ఫ్లోర్ బాత్‌రూంలో నుంచి ఈ పేలుడు సంభవించినట్లు స్థానిక పోలీసులు పేర్కొన్నారు. పేలుడు తీవ్రతకు బాత్‌రూం గోడలు ధ్వంసమై సమీపంలోని కిటికీల అద్దాలు పగిలిపోయాయి. ప్రస్తుతం ఫైర్ డిపార్ట్‌మెంట్ సహా పోలీసులు సహాయక చర్యలు అందిస్తున్నారు. ఈ ఘటనపై పంజాబ్ ముఖ్యమంత్రి చరణ్‌జిత్ సింగ్ చన్నీ ఆందోళన వ్యక్తం చేశాను. తాను వెంటనే లుధియానా వెళ్తున్నానని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కొంత మంది దేశ వ్యతిరేక శక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాయని, ఇలాంటి చర్యలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షిస్తామని సీఎం చన్నీ తెలిపారు.

## బీజేపీ, ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల రంగులు అవి: మాయావతి



లఖ్‌నవూ: తమ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి హిందూ-ముస్లిం అంటూ మతం రంగులు పులుముకోవడంలో బిజీగా ఉన్నాయని భారతీయ జనతా పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత మాయావతి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గడగడపకూ వెళ్లి ఈ రంగుల గుట్టు రట్టు చేయాలని ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ఎన్నికల గురించి మీడియాతో మాట్లాడారు. "ఎన్నికల లబ్ది కోసమే బీజేపీ, ఎస్పీ, కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు తమ లోపాలను కప్పి పుచ్చుకోవడానికి హిందూ-ముస్లిం అనే రంగులు వేసే పనిలో బిజీగా ఉన్నాయి. వారికి ఇంతకు మించి వేరే దారి లేదు. ప్రజల కోసం ఏదైనా చేస్తే చెప్పేవారు. ప్రజలకు ఏమీ చేయలేదు కాబట్టే మతం రంగులు అద్దుకుంటున్నారు. బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన ప్రతి నేత, ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలను హెచ్చరిస్తారు. ఈ పని ఇప్పుడే ప్రారంభం కావాలి" అని మాయావతి అన్నారు. ఇక అయోధ్యలోని రామమందిరం వద్ద బీజేపీ నేతలు, ప్రభుత్వ అధికారులు భూములు కొన్నారన్న వార్తలపై మాయావతి తీవ్ర స్థాయిలో స్పందించారు. "ఇది చాలా సీరియస్ అంశం. దీనిపై సుప్రీంకోర్టు కల్పించుకుని విచారణ చేయాలని మా పార్టీ కోరుతోంది. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంలోని ఒప్పందాలు అన్నీ రద్దు చేయాలి" అని మాయావతి అన్నారు.

## మూడు రోజులపాటు బహిరంగ కార్యక్రమాలకు దూరం: అఖిలేశ్ యాదవ్



లక్నో: త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ ఉత్తరప్రదేశ్‌లో రాజకీయాలు ఊపందుకున్నాయి. సభలు, సమావేశాలతో ప్రధాన పార్టీలన్నీ బిజీబిజీగా గడుపుతున్న వేళ సమాజ్‌వాదీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ప్రచారానికి ఫుల్‌స్టాప్ పడింది. మరో మూడు రోజులపాటు ఎలాంటి కార్యక్రమాల్లోనూ పాల్గొనబోనని ట్విట్టర్ ద్వారా ఆయన వెల్లడించారు. అంతేకాదు, పశ్చిమ యూపీలో నేడు జరగాల్సిన ర్యాలీకి కూడా హాజరు కాబోవడం లేదని ప్రకటించారు. అఖిలేశ్ యాదవ్ ఇలా ప్రకటించడం వెనక ఓ కారణం కూడా ఉంది. ఆయన భార్య, కుమార్తె కరోనా బారినపడడమే ఇందుకు కారణం. తనకు మాత్రం కరోనా నెగటివ్‌గా నిర్ధారణ అయిన టెస్టు రిపోర్టును ట్విట్టర్‌లో అఖిలేశ్ షేర్ చేశారు. అయితే, కుటుంబ సభ్యులకు కరోనా సోకడంతో ముందస్తు జాగ్రత్త చర్యగా మూడు రోజులపాటు ఎలాంటి కార్యక్రమాల్లోనూ పాలుపంచుకోబోనని స్పష్టం చేశారు. పశ్చిమ ఉత్తరప్రదేశ్ అలీగఢ్‌లోని ఇగ్లాస్‌లో లోక్‌దళ్‌తో కలిసి నేడు నిర్వహించే ర్యాలీలో సమాజ్‌వాదీ చీఫ్ పాల్గొనాల్సి ఉంది. అయితే, కరోనా కారణంగా ఆయన ఆగిపోవాల్సి వచ్చింది. తాను రావడం లేదని ఎలాంటి నిరాశ వద్దని ఘనంగా ర్యాలీ నిర్వహించాలని, కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొనాలని పార్టీ కార్యకర్తలకు అఖిలేశ్ దిశానిర్దేశం చేశారు.


Sneha PharmEasy

మీ ఇంటి వద్దకే మెడిసిన్స్ డోర్ డెలివరీ

మీ ఇంటి వద్దనే లాబ్ టెక్నీషియన్స్ తో టెస్టులు



100% మెడిసిన్స్ సేఫ్ డెలివరీ

మెడిసిన్స్ పై 18% డిస్కౌంట్

క్యాష్ ఆన్ డెలివరీ

5-step safety check | widest range of products | 500+ lab tests & health packages

వివరాలకు సంప్రదించండి

7660027683

snehamedlife@gmail.com

## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలలో ర్యాలీ

పోలవరం,ప్రజాపాలన ప్రతినిధి : ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా , గోదావరి నది ప్రాముఖ్యతను తెలుసుకోవాల్సి ఉందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ,(ఇరిగేషన్) కె. బాలకృష్ణ మూర్తి చెప్పారు.గురువారం పోలవరంలో ఆజాదీ కా అమృత మహోత్సవం లో భాగంగా ఇంజినీర్లు, సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల , జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సుమారు 400 మంది విద్యార్థులు, ఇంజనీర్లు, పిఐపి సిబ్బంది, ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, మీడియా , ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ మాఫీ జలాల పరిరక్షణ, వినియోగం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. నదులను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తు లో నీటి కోసం యుద్ధాలు జరుగుతాయని మేధావులు పలు సందర్భాల్లో పేర్కొన్నారని తెలిపారు. గోదావరి జీవనదిగా పేరొందినదని తెలిపారు. ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా నదుల సంరక్షణ కి నడుం బిగించాల్సి ఉందని, ముఖ్యంగా యువత భాగస్వామ్యం తోనే అది సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు ఆదిరెడ్డి, సుధాకరరావు , విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సంక్షేమ ఫలాలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రొద్దుటూరులో అభివృద్ధి పనులు
ప్రొద్దుటూరులో రూ. 515.90 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
ప్రొద్దుటూరులోని 5 ప్రధాన మురికి కాల్వల పనులకు రూ. 163 కోట్లు
ప్రొద్దుటూరులో నూతన మంచినీటి పైప్‌లైన్‌కు రూ. 119కోట్లు
ప్రొద్దుటూరులో నూతన కూరగాయల మార్కెట్ కోసం రూ. 50.90 కోట్లు
పెన్నానదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ. 53కోట్లు
ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రి మౌలిక వసతులకు రూ. 20.50కోట్లు
ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణకు రూ. 4.5కోట్లు
యోగివేమన ఇంజనీరింగ్ కాలేజ్ మౌలిక వసతుల కోసం రూ. 66కోట్లు
ఎస్‌సీఎన్‌ఆర్ డిగ్రీ కాలేజ్ నూతన గదుల నిర్మాణం కోసం రూ. 24కోట్లతో పనులు

## దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఒమిక్రాన్ కేసులు..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిసారించాలని ఆయన సూచించారు. ఒమిక్రాన్ అత్యంత వేగంగా వ్యాపిస్తున్న నేపథ్యంలో ముప్పు రాకముందే ఆంక్షలు అమలు చేయాలన్నారు. ఈ ఆంక్షలు కనీసం 14 రోజులు అమల్లో ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా రాబోయే పండగ రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత 20 రోజుల నుంచి దేశంలో ఒమిక్రాన్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అవసరమైతే రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూ విధించాలని కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలకు ఇదివరకే లేఖ రాసింది. వార్‌రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచిస్తోంది కేంద్రం.

## బిజెపి మహాసభను విజయవంతం చేయాలి: భరత్





కావలి డిశంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడలో 28న బిజెపి ఆధ్వర్యంలో జరిగే మహాసభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు తెలిపారు.కావలి పట్టణంలోని నమస్కార్ హెూటల్ కాన్ఫరెన్స్ హాలులో బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ కావలి, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల ముఖ్య నాయకులతో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు కందుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ 28వ తేదీ జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకొన్నా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని ప్రజలను భయపెట్టి భయాందోళనలకు గురిచేసి పాలన సాగిస్తున్నారని ఈ ప్రభుత్వానికి స్వస్తి పలకాల్సిన సమయం ఆసన్నమైందని వారు తెలిపారు. దోపిడీ విధానాలకు, అరాచకపాలనకు వ్యతిరేకంగా విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందని ఈసభకు అన్ని నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, మాధవరావు, ఇన్‌చార్జ్ నలిని, పాలడుగు సుభాషిణి, కంచర్ల మురళీకృష్ణ, పసుపులేటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైయస్



భీమవరం, డిసెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వీరవాసరం మండలం నౌడూరు గ్రామంలో జిల్లా పరిషత్ చైర్మన్ కౌరు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ గురువారం భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ .నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, జిల్లా పరిషత్ చైర్మన్ కౌరు శ్రీనివాసులు ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బి శెట్టిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి ఆనాడు 1475 కిలోమీటర్ల పాదయాత్రచేసి ప్రజల కష్టాలను తెలుసుకుని అధికారం చేపట్టిన తర్వాత ప్రజాపాలన అందించారని అన్నారు. ఆరోగ్యశ్రీ,, ఫీజు రీయింబర్స్మెంట్ ,ప్రతి ఒక్కరికి సొంతిల్లు లాంటి అనేక ప్రజాసంక్షేమ పథకాలను అమలుచేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు .తండ్రి బాటలోనే ఆయన తనయుడు ,నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాపాలన అందిస్తున్నారని, జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం లో నేడు లబ్ధిదారులకు సొంతింటి హక్కులు కల్పిస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు ఈ పథకంపై అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఇది తగదని అన్నారు .రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ద్వారా ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు ఈపథకం ద్వారా ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకుని దస్తావేజులను పొందాలని అన్నారు. ఇంటి దస్తావేజులు ఉంటే కుటుంబ అవసరాల నిమిత్తం ఆ దస్తావేజుల ద్వారా బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకోవచ్చని తెలిపారు. నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రజలకోసం పరితపించేవారని నేడు రాష్ట్రంలో ఎక్కడచూసినా రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు లేనిప్రాంతం ఉండదని అన్నారు. అటువంటి మహానాయకుడి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఆతర్వాత వచ్చిన పాలకులు రాష్ట్రాన్ని అధోగతి పట్టించారని విమర్శించారు .2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని అధికారం చేపట్టిన వెంటనే అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని, తామంతా ఆయన బాటలోనే నడుస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను కూడా అమలుచేస్తూ తండ్రి మాదిరిగానే ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి మంచిపేరు తెచ్చుకున్నారని అన్నారు .

అనంతరం జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన దస్తావేజులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, గుణ్ణం నాగబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, రాష్ట్ర అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, తాసిల్దార్ మేడిది సుందర్రాజు, ఎంపీడీవో జి స్వాతి, హౌసింగ్ డిఈ వెంకటరమణ, మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, పాలకొల్లు జెడ్పీటిసి నడపన గోవిందరాజు, సర్పంచులు , ఎంపిటిసిలు పాల్గొన్నారు.








నారాయణ స్కూల్ కరెన్సీనగర్ క్యాంపస్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న 1వ తరగతి విద్యార్థులు

# ప్రభుత్వం గర్వపడుతుంది

(మొదటి పేజీ తరువాయి)

ద్వారానే నడుస్తోందన్న విషయాన్ని మర్చిపోతున్నారు. భారతదేశం ఏటా ఎనిమిదిన్నర లక్షల కోట్ల విలువైన పాలను ఉత్పత్తి చేస్తోందని ప్రధాని మోడీ గుర్తు చేశారు.బనాస్ డెయిరీ ప్లాంట్ వల్ల పూర్వాంచల్‌లోని దాదాపు 6 జిల్లాల ప్రజలు ఉద్యోగాలు పొందడమే కాకుండా రైతులు, పశువుల యజమానులు కూడా ఎంతో ప్రయోజనం పొందుతారని ప్రధాని మోడీ అన్నారు. నేడు, వారి ఇళ్ల పత్రాలు కూడా లక్షలాది మంది యూపీ ప్రజలకు అందజేయడం జరిగింది. రూ. 1500 కోట్లకు పైగా విలువైన పథకాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ ప్రణాళికలు వారణాసి చిత్రాన్ని మారుస్తాయి. మన ప్రాంగణంలో పశువులు ఉండటం శ్రేయస్సుకు సంకేతమని ప్రధాని అన్నారు. ఆవు నా చుట్టూ ఉండాలి, నేను గోవులలో నివసించాలి అని మన గ్రంధాలలో కూడా చెప్పబడింది. పాడి పరిశ్రమ కోసం కామధేను కమిషన్‌ను ఏర్పాటు చేశామని, రైతులను కిసాన్ క్రెడిట్ కార్డ్‌తో అనుసంధానం చేశామని ప్రధాని మోడీ అన్నారు. పశుగ్రా, ఇంటికే చికిత్స కోసం ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. జంతువులలో డెక్క, నోటిని వదిలించుకోవడానికి టీకా ప్రచారం జరుగుతోంది. ఈ వ్యాక్సిన్‌లన్నీ ప్రభుత్వం ఉచితంగా అందించింది.ఇవాళ యూపీ దేశంలోనే అత్యధికంగా పాలను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా ఉందని ప్రధాని మోడీ అన్నారు. దేశంలోని పాడిపరిశ్రమ, పశుపోషణ, శ్వేత విప్లవంలో వస్తున్న కొత్త శక్తి రైతుల ఆర్థిక పరిస్థితిని బాగా మెరుగుపరుస్తాయని నేను నమ్ముతున్నాను. ఇది దేశంలోని 10 కోట్ల మందికి పైగా చిన్న రైతులకు అదనపు ఆదాయ సాధనంగా మారుతుంది. భారతదేశంలోని పాల ఉత్పత్తులకు ప్రపంచంలోనే భారీ మార్కెట్ ఉంది. పశుపోషణ అనేది మహిళలు ఎదగడానికి సమర్థులుగా మారడానికి ఒక మార్గం. బయోగ్యాస్, సేంద్రీయ వ్యవసాయం, సహజ వ్యవసాయంలో పశువులు ప్రధానమైనవి. పాలకు యోగ్యత లేని జంతువులు భారం కాదు, రైతుల ఆదాయాన్ని పెంచడానికి ఉపయోగపడతాయి. రైతులను ఆదుకోవడంపై మా డబుల్ ఇంజన్ ప్రభుత్వం పూర్తిగా సీరియస్‌గా ఉందన్నారు ప్రధానమంత్రి.

## డిగ్రీ కళాశాలకు ఉచితంగా నాలుగున్నర ఎకరాల స్థలం కేటాయించిన ప్రభుత్వం



కొవ్వూరు,ప్రజాపాలన ప్రతినిధి : కొవ్వూరు పట్టణంలోని డిగ్రీ కాలేజీకి నాలుగున్నర ఎకరాల స్థలం ఉచితంగా కేటాయించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేస్తూన్నట్లు రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో తెలియ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్య కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యను అందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. కొవ్వూరు లో ఏర్పాటు చేసిన డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం తగిన మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటర్మీడియట్ కళాశాలలో నే డిగ్రీ కళాశాల ను నిర్వహించడం వలన ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా విడివిడిగా డిగ్రీ, ఇంటర్ విద్యార్థులకు తరగతు లు నిర్వహించాల్సి వస్తోందన్నారు. తరగతులు నిర్వహణలో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. డిగ్రీ కళాశాల కోసం ఉచితంగా ఇచ్చిన నాలుగున్నర ఎకరాల విస్తీర్ణంలో అన్ని సదుపాయాలతో కూడి మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టడం కోసం నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగినట్లు, సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. కొవ్వూరు, పరిసర ప్రాంతాల్లో ని మండలాల విద్యార్థులు కోసం కొవ్వూరు లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కి ప్రజలు తరపున కృతజ్ఞతలు మంత్రి తెలిపారు. కొవ్వూరు తోపాటు, పోలవరం, దేవరపల్లి, చాగల్లు, గోపాలపురం, తాళ్లపూడి, తదితర మండలాల వారు రాజమహేంద్రవరం వెళ్లే వ్యయ ప్రయాస తప్పుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హార్టికల్చర్ హబ్ గా నూజివీడు ప్రాంతం: ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్, 23 : నూజివీడు ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానిక మామిడి పరిశోధనా కేంద్రంలో గురువారం సీజనల్ కండీషన్స్ లో మామిడి పంటల పరిరక్షణపై డివిజన్ స్థాయి మామిడి రైతులకు జరిగిన అవగాహనా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ నూజివీడు ప్రాంతం మామిడి పళ్లకు బ్రాండ్ అన్నారు. నూజివీడు ప్రాంతంలో పండే మామిడి పళ్లకు దేశ , విదేశాలలో మంచి డిమాండ్ ఉందన్నారు. హైద్రాబాద్, బెంగళూర్, ఢిల్లీ వంటి నగరాలలో నూజివీడు మామిడి పళ్లకు ఎంతో మంచి డిమాండ్ ఉందన్నారు. నూజివీడు ప్రాంతం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఎంతో అనువైన ప్రాంతమన్నారు. ఈ ప్రాంతంలో మామిడి, జామ, అరటి వంటి ఉద్యానవన పంటల అభివృద్ధికి 300 కోట్ల రూపాయలతో ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అధిక వయస్సు కలిగిన మామిడి చెట్లను తొలగించకుండా ప్రూనింగ్ ద్వారా పంటకు అనుకూలంగా సంరక్షించుకోవచ్చన్నారు. మామిడి తోటలలో తెగుళ్ల నివారణ పనులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేయించామన్నారు. నూజివీడులో మామిడి పరిశోధనా కేంద్రం, సమగ్ర మామిడి పండ్ల శుద్ధి, చీడ నియంత్ర కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రైతాంగాన్ని ఆదుకునే కార్యక్రమాలను నిరంతర యజ్ఞంలా ముఖ్యమంత్రి చేస్తున్నారన్నారు. రైతుభరోసా, వడ్డీలేని రుణాలు, సాగుకు ఉచిత విద్యుత్, ఉచిత పంటల భీమా వంటి ఎన్నో కార్యక్రమాలతో పాటు, రైతుకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు రైతు భరోసా కేంద్రాలు సేవలందిస్తున్నాయన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంటలను నష్టపోయిన ఉద్యానవన రైతులను ఆదుకున్నామన్నారు. రైతులు తాము పండించిన పంటలకు అధిక ధర లభించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావలసిన అవసరం ఉందన్నారు. సీజనల్ కండిషన్స్ లో మామిడి పంటను పరిరక్షించుకునేందుకు వ్యవసాయ, ఉద్యానవన అధికారులు శాస్త్రవేత్తలు రైతులకు సూచనలు చేయాలన్నారు. మామిడి పంటకు చీడపీడలు. సోకకుండా, మంగు వంటి వ్యాధుల బారిన పడకుండా శాస్త్రవేత్తలు, ఉద్యానవన శాఖాధికారులు రైతులకు సూచనలు చేయాలన్నారు. మామిడి పూత దశలో రాలిపోకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలుపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ముందుగా కేంద్రం ఆవరణలో శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు మొక్కను నాటారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు గుడిమల్ల కృష్ణంరాజు నూజివీడు మున్సిపల్ చైర్ పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ కౌన్సిలర్ శీలం రాము ఎంపీపీ అరేపల్లి శిరీష ఏ పి ఎం ఐ పి ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎల్ విద్యాసాగర్, మండల వ్యవసాయశాఖ అధికారి చాముండేశ్వరి, ఉద్యావనాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె. జ్యోతి, ఉద్యానవనాలు అధికారి రత్నమాల, శాస్త్రవేత్తలు కనకమాలక్ష్మి, జె స్రవంతి ,ఆర్ రాజ్యలక్ష్మి, ఉద్యానవన శాఖ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి, ప్రభృతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరి సహకారం అవసరం: ఎం.ఈ. ఓ.శ్రీధర్



కావలి డిశంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి : పర్యావరరణ పరిరక్షణకు అందరి సహకారం అవసరం అని కావలి ఎం.ఈ. ఓ. శ్రీధర్ తెలిపారు. గురువారం పట్టణ వెంగళరావు నగర్ లో గల శ్రీ పొట్టిశ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు హ్యాపీ సేవా సంస్థ , ఎం.పి.జె వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ క్యారీబ్యాగులను నివారిద్దాం -గుడ్డసంచులనే వినియోగించడం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు విద్యా ర్థులకు ప్లాస్టిక్ కవర్లతో ఏర్పడే నష్టాలగురించి వివరించారు. ఎం.ఈ. ఓ శ్రీధర్ మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. ఎంఈ .ఓ శ్రీధర్ ని సంస్థ ఆధ్వర్యంలో ఘనం గా సన్మానించారు. తదుపరి విద్యార్థులకు గుడ్డ సంచులు పంపిణి చేశారు. కార్యక్రమంలో హ్యాపీ సంస్థ అద్య క్షులు సయ్యద్. ఘనీభాష, ఎం.పి.జె. అద్య క్షులు షేక్. రఫీఅహ్మద్, హెచ్. ఎం. సుబ్బారావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్ గోళ్ళ. అమరజోతి, విజయ్. దేవరకొండ, షేక్. అబ్దుల్లా, షేక్. కరీముల్లా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసమే జగన్ , జగన్ అడుగుజాడల్లోనే నా పయనం

## మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్





చీరాల(ఒంగోలు) : పేద ప్రజల కోసమే సీఎం జగన్ పుట్టాడని, జగన్ అడుగుజాడల్లోనే నా పయనమని,చీరాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్ ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ కొనియాడారు. ఆయన పంథా నచ్చే వైసీపీలోకి తాను వెళ్లానని, జగన్ అడుగుజాడల్లోనే నడుస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో, భారీ ర్యాలీగా చీరాల చేరుకొని, చీరాల పట్టణములో, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడ నుండి బయలుదేరి, పేరాలలోని ఎ.ఆర్.యం.హైస్కూల్ (పేరాల హైస్కూల్) ప్రాంగణంలో, మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఆమంచి ఆధ్వర్యంలో పేరాల మున్సిపల్ హైస్కూల్లో , జగన్ బర్త్ వేడుకలతో పాటు, సెమీ క్రిస్మస్ వేడుకలు కూడా, అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఆయన క్షీరాభిషేకం చేశారు. అనంతరం పేరాల హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆమంచి మాట్లాడుతూ, పదవి ఉన్నా లేకపోయినా, తన చివరి శ్వాస వరకు, ప్రజా సేవ చేస్తూనే ఉంటానని ఉద్ఘాటించారు. తనను ఎమ్మెల్యే వరకు తీసుకెళ్లిన చీరాల ప్రజలకు తాను రుణపడి ఉంటానని, ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా, తాను అండగా నిలుస్తానని ఆయన హామీ ఇచ్చారు. గత పదహారు సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నానని, ఇది రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న కార్యక్రమం కానే కాదన్నారు. చీరాలనేది యాభై ఏడు కులాల సమూహమని, బడుగు బలహీన వర్గాల వారు అధికమని, వారికి చేయుతనివ్వడం తన లక్ష్యమన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా, మూడు వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు.

– అడ్డంకులు సృష్టించినా, అదిరిపోయే రీతిలో ఆమంచి సభ!.., ఆగని ఆ.మంచి కార్యక్రమం..!

చీరాల నియోజకవర్గ వైసిపిలో సాగుతున్న ఆధిపత్య పోరాటంలో భాగంగా, సీఎం జగన్ బర్త్ వేడుకల నిర్వహణ విషయంలో, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్‌కు, ఎమ్మెల్యే బలరాంవర్గం అడుగడుగునా అడ్డుతగిలింది. అయినా ఆమంచి తనదైన శైలిలో, ఆ వేడుకలను నిర్వహించి, తన మార్క్ చూపించారు. వివరాల్లోకి వెళితే ... ఆమంచి కృష్ణమోహన్ ముఖ్యమంత్రి జగన్ బర్త్ డే వేడుకలతో పాటు, సెమీ క్రిస్మస్ వేడుకలను,చీరాల మున్సిపల్ బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో, నిర్వహించతలపెట్టి మున్సిపాలిటీ అనుమతి కోరారు. గత రెండు సంవత్సరాలుగా కూడా, ఆయన ఆధ్వర్యంలో అదే ప్రాంగణంలో, ఈ కార్యక్రమాలు జరిగాయి. అయితే ఎమ్మెల్యే బలరామ్ ఆధీనంలో ఉండే, చీరాల మున్సిపాలిటీ ఆ ప్రాంగణాన్ని ఆమంచి కి, ఇవ్వడానికి అనుమతి నిరాకరించింది. దీంతో వారు వేరే ప్రదేశాలు చూసుకోగా, అక్కడా అడ్డంకులు ఎదురయ్యాయి. చివరకు చీరాల డీఎస్పీ జోక్యంతో, పేరాల హైస్కూల్ ప్రాంగణం వారికి దక్కింది. ఇదంతా పూర్తయ్యేసరికి, మంగళవారం తెల్లారిపోయింది. సమయం చాలా తక్కువున్నప్పటికీ, ఆమంచి వర్గీయులు యుద్ధ ప్రాతిపదికపై పనిచేసి, పేరాల హైస్కూల్లో వేడుకల నిర్వహణకు, ఏర్పాట్లు పూర్తి చేశారు. దీంతో ఆమంచి ఆధ్వర్యంలో, జగన్ బర్త్‌డేవేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలు నిరాటంకంగా జరిగిపోయాయి. సభా ప్రాంగణం మారినప్పటికీ, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహిళలతో మైదానం కిక్కిరిసిపోయింది. మొత్తంగా ఆమంచికార్యక్రమాలు సక్సెస్ అయ్యాయి. సభా వేదిక మీద పలువురుఆమంచివర్గం నేతలు, సీఎం బర్త్‌డే వేడుకలనిర్వహణకు, తమకు ఎదురైనఆటంకాలను ప్రజలకు వివరించారు. కొందరైతే ఆవేశపడ్డారు. కానీ కృష్ణమోహన్ అందరికీ సర్దిచెప్పి, వాతావరణాన్ని చల్లబరిచారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి.చైర్మన్ మార్పుగ్రెగొరీ, వేటపాలెం జడ్పీటీసీ బండ్ల తిరుమలాదేవి, చీరాల జడ్పీటీసీ ఆకురాతి పద్మిని, మునిసిపల్ కౌన్సిలర్లు సల్లూరి సత్యానందం, గుండాల సలోమి, యంగ్రపాటి కెజియా, యాతం.శాంతి, పండ్లూరి శిరీష, షేక్ షహిదా, పాపిశెట్టి సురేష్‌నాయుడు, దానరి శ్రీనివాసులు, గాజుల శ్రీహరి, ఉప్పులూరి శోభనారెడ్డి, ఎ.ఎం.సి.డైరెక్టర్లు సుబ్బారావు, కొమ్మనబోయిన శివ, చీరాల మండల రూరల్ కన్వీనర్ మేడిబోయిన బలరామి రెడ్డి, గోలి అంజలి దేవి, ప్రముఖ న్యాయవాది కర్నేటిరవి, పరసబోయినతులసి, షేక్ సిరాజ్, మాజీకౌన్సిలర్‌లు శీలం శ్యామ్, కందుల విజయ్ కుమార్, చెల్లి బాబు రావు, కన్నెగంటి శ్యామ్, కడలి జగదీష్, మిరియాల శ్రీనివాసరావు, చావల వాసు, యాతం మేరీ బాబు, పిసిసి సభ్యులు యాతంక్రాంతి, పీఎస్ డేవిడ్ కుమార్, పెర్లిఆనంద్, సాంబయ్య, కొండ్రుఅన్నపూర్ణమ్మ, కోటి దాసు, పైడి రాజేష్, దాసరి శ్రీకాంత్, గుద్దంటి దుర్గ, రాధాకృష్ణ, కాగిత కిషోర్, భట్టిప్రోలు శంకర్, గొర్రెముచ్చురాంబాబు, వీరమళ్ళ కోటేశ్వరరావు, డొక్కాసురేష్, తమ్మన పవన్, సయ్యద్ షబ్బీర్, మరియు చీరాల నియోజకవర్గ మహిళామతల్లులు, వైయస్ఆర్ సిపి కార్యకర్తలు, ఆమంచి అభిమానులు, చీరాల యువత, క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాలతోనే పరిపూర్ణ అరోగ్యం.. మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్



గుడివాడ : గ్రామిణా ప్రాంతలలోని యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి నెహ్రూ యువ కేంద్రం అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాలలో విద్యార్థులు పాల్గొన్ని పరిపూర్ణ అరోగ్యం సాధించాలని మున్సిపల్ కమిషనర్ పి.జె సంపత్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం నిర్వహణలో 2రోజులు వివిధ క్రీడపోటిలను నిర్వహించారు. ఈ పోటీలను మున్సిపల్ కమిషనర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామిణా ప్రాంతలో యువతకు క్రీడాలలో పూర్తి నైపుణం అందించేందుకు జిల్లాస్థాయి క్రీడాపోటిలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యువకేంద్రం జిల్లా కో అర్డినేటర్ రాము, పిఇటి మడకా ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జీ), వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, బిజెపి రాష్ట్ర నాయకులు గుత్తికొండ శ్రీరాజబాబు, వైసీపి నాయకులు చింతల భాస్కర్, మల్లిపూడి శ్రీనివాసచక్రవర్తి, వద్దాది రాజేష్, క్రీడాకాలు తదితరులు పాల్గొన్నారు.

## సఖల మానవాళికి క్రీస్తు మార్గం అనుసరణీయమైనది: రంగబాబు తాటికొండ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :ఈ రోజు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఆఫీసు తాడేపల్లి నందు సెమి క్రిస్మస్ వేడుకలలో విజయవాడ తూర్పు నియోజకవర్గ బీ.సీ.విభాగం సమన్వయకర్త తాటికొండ రంగబాబు పాల్గొనటం జరిగిందిలి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నవరత్నాలు వైస్ చైర్మన్ అంకంరెడ్డి నాగ నారాయణ మూర్తి తో కలసి కేకు కటింగ్ చేసి రాష్ట్ర వ్యాప్తంగా గల క్రిష్టియన్ సహోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,గౌరవనీయ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన రెడ్డి జనరంజక పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సమాజంలోని ప్రతి ఒక్కరికి కులం మతంతో సంబంధం లేకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి నవరత్నాల ద్వారా చక్కని ప్రణాళికాబద్ధమైన పరిపాలన అందిస్తున్నారని నారాయణ మూర్తి తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు,, నాయకులు పాల్గొన్నారు.

## విఆర్ఓ అసోసియేషన్ అధ్యక్షుడిగా గూడపాటి



గుడివాడ : ఎపి గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా గూడపాటి లక్ష్మణరావు, కార్యదర్శిగా కాటూరి అనిల్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైయారు. గురువారం స్థానిక ఎన్‌జీవోస్ హూమ్‌లో రాష్ట్ర గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం అధ్యర్యంలో మండల కమిటి ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గూడపాటి లక్ష్మణరావు, ఉపాధ్యక్షులుగా కనుమూరి నాగేశ్వరరావు, కార్యదర్శిగా కాటూరి అనిల్‌కమార్, కోశాధికారిగా ఆరేపల్లి సుధారాణి, సంయుక్త కార్యదర్శిగా యుద్దనపూడి వంశీకృష్ణ, కమీటి సభ్యులుగా చైతన్య, రవితేజ, జ్యోతిరెడ్డి, పూజిత, ఉదయలక్ష్మీ, ఇతియాజ్, శివనాగేంద్ర, ఫణిప్రియకుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైయారు. నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ విఆర్ఓల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. గ్రేడ్-1, 2 విఆర్ఓలను ఒకే గ్రేడ్‌గా చేయలని డిమాండ్ చేశారు.

## కౌన్సిలర్ సత్యానందం ఆధ్వర్యంలో, సెమీ క్రిస్మస్ వేడుకలు




చీరాల(ఒంగోలు) : చీరాలమున్సిపాలిటీ 31వ వార్డులో కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ఆధ్వర్యంలో, సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చీరాల నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రీస్తు లోకరక్షకుడిని, ఆయన బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగాతనఅనుచరుడిగా ఉంటూ, అనేక సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యానందాన్ని ఆమంచి అభినందించారు. క్రిస్మస్‌సందర్భంగా, పేదమహిళలకు ఆమంచి చేతులమీదుగా చీరలు,పంపిణీ చేశారు. తన శక్తి మేరకు,వార్డు ప్రజలకు, ఆమంచిస్ఫూర్తితో సేవచేస్తూనే ఉంటానని సత్యానందం చెప్పారు.ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరి, కౌన్సిలర్లు గుండాల సలోమి వసంత్, ఉప్పులూరి శోభనారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, షేక్ షహీదారెహమాన్, పాపిశెట్టి సురేష్ నాయుడు, గాజులప్రశాంతి, శ్రీహరి, యాతం మెరీబాబు,సునీల్,మాజీ మున్సిపల్‌చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు,శీలం శ్యాం, న్యాయవాది కర్నేటిరవి, కోటి దాసు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - టిడిపి సినీయార్ నాయకలు దింట్యాల



గుడివాడ : రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించకుండ, రైతులు వద్ద నుండి కోనుగోలు చేసిన ధన్యయానికి నేటి వరకు డబ్బులు చెలించకుండా జాతీయ రైతు దినోత్సవలను నిర్వహించడం సిగ్గుచేటాని టిడిపి సీనియార్ నాయకులు దింట్యాల రాంబాబు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు మోసం చేసున్నయన్నారు. గత ఏడాది రైతుల దగ్గర నుండి కోనుగులు చేసిన ధాన్యనికి నేటి వరకు డబ్బులు చేల్లించదకుండా ఇబ్బందులకు గురిచేస్తునరన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు రైతులను అన్ని విధాలుగా అందుకుందన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుతం రైతులకు చేల్లించలసిన డబ్బును వెంటనే చెల్లించాలని, నేడు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు కోనుగోలు చేసి వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు శొంఠి రామకృష్ణ, చింతల ప్రసాద్, ముళ్ళపూడి రమేష్, రామథేణు వేణుబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్ పాస్ పనుల మరమ్మతులు ప్రారంభం

కావలి డిశంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి :పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి మరమ్మతు పనులు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మాజీ కౌన్సిలర్ చిన్న పుల్లయ్య, గుడ్లూరు మాల్యాద్రి పర్యవేక్షణలో గురువారం నుండి పనులు ప్రారంభమయ్యాయి. గత నెల రోజుల నుంచి పడిన వర్షాలకు రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు మరమ్మతులకు గురైన ది. ద్విచక్ర వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉండటం తో ఎమ్మెల్యే పరిశీలించారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాలతో పనులు చకచకా జరుగుతున్నాయి. వైకుంఠపురం జనతా పేట వాసులు రోడ్డు మరమ్మతు పనులను చేపట్టడంతో సంతోషం వ్యక్తం చేశారు.

## ఫీజుల విషయంలో ప్రైవేటు విద్యాసంస్థలు వేధింపులు తగవు

### విద్యార్థుల సమస్యలపై సమైక్య పోరాటాలు ఏఐఎస్ఎఫ్, ఎన్ ఎస్ యూ సంయుక్త సమావేశం



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)విద్యార్థుల సమస్యలపై సమైక్యంగా పోరాడాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సుభాని మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులు అన్ని ప్రైవేటు పాఠశాలను, కళాశాలను సందర్శించి యాజమాన్యాలతో చర్చించాలని కోరారు. విద్యార్థులను ఫీజుల విషయంలో యాజమాన్యం ఇబ్బంది పెట్టకుండా, వారి చదువులకు ఇబ్బందులకు గురి చేయకుండా నేరుగా తల్లిదండ్రులతోనే సంప్రదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అమీర్, దుర్గారావు మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులకు ఫీజుల విషయంలో వేధించటం తగదన్నారు. ఎన్ ఎస్‌యూ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ బాష మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్నిపూర్తిగా నిర్లక్ష్యంచేసిందని విమర్శించారు. అమ్మ ఒడి నిధులు విడదల కాకపోవటంతో ప్రైవేటు విద్యాసంస్థల యాజమన్యాలకు పేద, మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో విద్యార్థి సంఘ నాయకులు వేణు, నసిరుద్దీన్, అబ్దుల్లా ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి చినబాబు పాల్గొన్నారు.

## గుంటూరులో ప్రవేశించిన నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : సుప్రసిద్ధ స్టాండలోన్ ఆరోగ్య బీమా సంస్థలలో ఒకటైన నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తాము గుంటూరులో కార్యకలాపాలు ప్రారంభించినట్లు వెల్లడించింది. రాబోయే ఐదేళ్లలో గుంటూరులో 20వేల మందిని చేరుకోవాలని ఇది లక్ష్యంగా పెట్టుకుంది. గుంటూరులో నివా బుపా వినియోగదారులు 42 నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో క్యాష్‌లెస్ సదుపాయం పొందడంతో పాటుగా దేశవ్యాప్తంగా 7900కు పైగా హాస్పిటల్స్‌లో ఈ సౌకర్యం పొందగలరు. ఈ ప్రారంభంతో ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు, రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, కడప, అనంతపూర్‌లో కంపెనీ కార్యకలాపాలు నిర్వహిస్తుందని నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ రిటైల్ సేల్స్ డైరెక్టర్ అంకుర్ ఖర్బంద వెల్లడించారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 24, డిసెంబరు 2021

# జాగ్రత్త పడాల్సిందే!

అనుకున్నంతా అయింది. నవంబర్ 24న దక్షిణాఫ్రికా అప్రమత్తం చేసిన కరోనా కొత్త వేరియంట్ ఒమిక్రాన్ నెల తిరిగేసరికల్లా 90కి పైగా దేశాలకు విస్తరించింది. మునుపటి డెల్టా వేరియంట్ కన్నా 3 నుంచి 5 రెట్లు ఎక్కువ వేగంతో విస్తరిస్తూ, ఒకటిన్నర–రెండు రోజుల్లో కేసులు రెట్టింపయ్యే సత్తా ఉన్న ఒమిక్రాన్ అమెరికా సహా అనేక దేశాలను వణికిస్తోంది. బ్రిటన్‌లో రోజువారీ కేసులు లక్షకు చేరుకున్నాయి. పలు ఐరోపా దేశాలు మళ్ళీ షరతులు పెట్టాయి. నెదర్లాండ్స్, తాజాగా చైనాలో కోటీ 30 లక్షల మందికి ఆవాసమైన షియాన్ లాక్డౌన్ పెట్టాయి. 'చరిత్రలో మిగతా వైరస్‌లన్నిటి కన్నా వేగంగా ఒమిక్రాన్ వ్యాపిస్తోంది. త్వరలోనే ప్రపంచంలో ప్రతి దేశంలో అది ఉంటుంది. రాబోయే మూడు నెలలు ప్రపంచానికి గడ్డుకాలం' –ప్రసిద్ధ వ్యాపార దిగ్గజం బిల్ గేట్స్ మంగళవారం చేసిన ఈ భవిష్యత్ అంచనా ట్వీట్ అలసత్వం వహిస్తున్న అందరికీ మరో మేలుకొలుపు. ఒమిక్రాన్ పూర్తి తీరుతెన్నులు, దానిపై ప్రస్తుత టీకాల సామర్థ్యం లాంటివి ఇప్పటికీ కచ్చితంగా తేలలేదు. టీకా రెండు డోసులూ వేసుకున్నవారికి సైతం ఒమిక్రాన్ బెడద తప్పట్లేదన్న డేటా మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఈ అనిశ్చితి మధ్యనే వివిధ దేశాల్లో ఒమిక్రాన్ కేసుల పెరుగుదలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో క్రిస్మస్, న్యూ ఇయర్ వేళ నలుగురూ కూడి చేసుకొనే వేడుకలను వాయిదా వేసుకోవాలన్నది ఆరోగ్య సంస్థ తాజా విజ్ఞప్తి. మన దేశంలో పండుగలకు తోడు పంజాబ్, ఉత్తర ప్రదేశ్, గోవా సహా అయిదు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికలు, ర్యాలీలు ఇప్పుడే భయం పుట్టిస్తున్నాయి. భారత్‌లో మూడో వేవ్ తప్పదనీ, ఫిబ్రవరికి అది పతాక స్థాయికి చేరుతుందనీ, రోజుకు 1.5 నుంచి 1.8 లక్షల కేసుల వరకు రావచ్చనీ ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ విద్యాసాగర్ సారథ్యంలోని 'నేషనల్ కోవిడ్19 సూపర్ మోడల్ కమిటీ' అంచనా. ఈ పరిస్థితుల్లో కర్ణాటక, తాజాగా ఢిల్లీ సహా కొన్ని రాష్ట్రాలు సమావేశాలు, సామూహిక ఉత్సవాలపై షరతుల మొదలు నిషేధం దాకా చర్యలు మొదలుపెట్టాయి. ఒమిక్రాన్ కేసుల్లో భారత్ ఇప్పటికే 250 మార్కు దాటేసింది. ఢిల్లీ, మహారాష్ట్ర, తెలంగాణలు ఈ కొత్త వేరియంట్ కేసుల్లో ముందు వరుసలో ఉన్నాయన్న సమాచారంతో ప్రజలు, ప్రభుత్వాలు మరింత అప్రమత్తం కావాల్సి వచ్చింది. డిసెంబర్ 15 నుంచి అంతర్జాతీయ విమానాలను పూర్తిగా అనుమతించాలనుకొన్నా, భారత్ సహా దాదాపు 25 దేశాలు వెనక్కి తగ్గాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అవసరాన్ని బట్టి రాత్రి కర్ఫ్యూలు, షరతులతో కూడిన అనుమతులు, కంటైన్మెంట్ జోన్లు పెట్టాలంటూ కేంద్రం మంగళవారం పారాహుషార్ సందేశం పంపిన విషయం మర్చిపోలేం. దేశంలో కరోనా పరిస్థితిపై ప్రధాని మోదీ గురువారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహిస్తుండడం గమనార్హం. ఒమిక్రాన్‌తో కోవిడ్ వ్యాపిస్తున్నా, మునుపటిలా పెద్ద సంఖ్యలో మరణాలు నమోదు కాకపోవడం ఉన్నంతలో ఊరట. అలాగని అశ్రద్ధ చేయలేం. ఒకేసారి వందలు, వేల సంఖ్యలో కరోనా బారినపడ్డ వారు ఆసుపత్రి పాలైతే, పరిస్థితి ఏమిటన్నది ఊహించడం కష్టం. ప్రస్తుతం భారత్‌లో సీనియర్ సిటిజన్ల సంఖ్య 13.8 కోట్లు. వారిలో సగం మందికి కరోనా తీవ్రంగా వచ్చినా, పరిస్థితి అతలాకుతలమవుతుంది. కరోనా దెబ్బతో రెండేళ్ళ క్రితంతో పోలిస్తే, ఇప్పుడు పౌర ఆరోగ్య వసతులు కొంత మెరుగైనమాట నిజమే కానీ, పడకల మొదలు ఆక్సిజన్ దాకా ఎందరికి సరిపోతాయన్నది చెప్పలేం. ప్రపంచానికి కరోనా పరిచయమైనప్పటి నుంచి ఇప్పటి దాకా పని ఒత్తిడితో శారీరకంగా, మానసికంగా డస్సిపోయిన వైద్య సిబ్బందికి అది మరింత భారమయ్యే ప్రమాదమూ ఉంది. మరోపక్క ప్రస్తుతం కరోనాపై అత్యంత ప్రభావశీలమైన యాంటీబాడీ కాక్‌టైల్ చికిత్సకయ్యే రూ. 60 వేల ఖర్చు సామాన్యులు భరించడమూ కష్టమే. ఈ పరిస్థితుల్లో అనేక దేశాలు రోగ నిరోధకశక్తిని పెంచే బూస్టర్ డోస్‌గా మూడో డోస్ మార్గం పట్టాయి. ఇజ్రాయెల్ ఏకంగా 4 డోసుల విధానం వైపు నడుస్తోంది. త్వరలో ఆ పద్ధతిని ఆచరణలో పెడితే, నాలుగు డోసుల పద్ధతి అనుసరిస్తున్న తొలి ప్రపంచ దేశం ఇజ్రాయెలే అవుతుంది. మామూలుగా టీకా వల్ల కలిగే ఇమ్యూనిటీ మూడు నెలల మొదలు ఏడాది లోపల తగ్గిపోతుందని నిపుణుల మాట. అందుకే, భారత్‌లో సైతం నిర్ణీత రెండు డోసులే కాకుండా మూడోదీ వేయాలనే డిమాండ్ పెరుగుతోంది. ఒమిక్రాన్ బెడదతో కనీసం ఫ్రంట్‌లైన్ వర్కర్లకూ, ఇతర అనారోగ్యాలున్న వారికైనా ముందుగా ఈ బూస్టర్ డోస్ వేయాలనే వాదన రోజురోజుకూ బలం పుంజుకుంటోంది. ఇప్పటికైతే బూస్టర్ డోస్‌లు, పిల్లలకు టీకాలకు సర్కార్ సుముఖంగా లేదు. మామూలు జలుబు వైరస్ నుంచి ఒమిక్రాన్ తన జన్యుద్రవ్యాన్ని తీసుకుందని ఎన్‌ఫెరెన్స్ సంస్థ అధ్యయనం. అలాగే, ప్రాథమిక సమాచారాన్ని బట్టి ఒమిక్రాన్ చివరకు కోవిడ్ వ్యాధిగా కాక, సాధారణ కోవిడ్ ఫ్లూలా తయారవుతుందని ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ వైద్యుడు ప్రవీణ్ హిసారియా అంచనా. అదే నిజమైతే, ప్రపంచం నెత్తిన పాలు పోసినట్టే! ఆధునిక భారతావనిలో క్రికెట్, మతం, రాజకీయాలు మూడూ అతి పెద్ద విశ్వాసాలనుకుంటే, చివరి రెండింటితో ఉత్సవాలు, ఊరేగింపుల పుణ్యమా అని కరోనా వ్యాప్తి ఉదంతాలు గత రెండేళ్ళలో అనేకం. టీకాలు వేసుకోవడం, భౌతిక దూరం–మాస్కు ధారణ లాంటి కోవిడ్ జాగ్రత్తలతో కూడిన ప్రవర్తన– ఈ రెండే ఎన్ని వేరియంట్లొచ్చినా శ్రీరామరక్ష అంటున్న ఎయిమ్స్ డైరెక్టర్ రణదీప్ గులేరియా మాటలే తారకమంత్రం.

# మూడుముళ్లపై చిక్కుముళ్లు




సంస్కరణ అనేది ఎప్పుడైనా, ఎక్కడైనా సరళరేఖ వంటిదేమీ కాదు. ఎగుడుదిగుళ్లుంటాయి. అది ముళ్లబాట. పూలు కురుస్తాయన్న హామీ లేదు... కానీ, రాళ్లవాన కోసం సిద్ధపడాల్సిందే. భిన్నజాతులు, మతాలు, కులవర్గాలు ఉన్న ఇండియా లాంటి దేశంలో ఏ విషయంలో ఎలాంటి సంస్కరణ తీసుకొచ్చినా– అది అందరికీ నచ్చుతుందని కానీ, నచ్చాలని కానీ ఏమీ లేదు. ఎవరి చిత్రం వారిదే, ఎవరి ఇష్టం వారిదే అయినప్పుడు ఇదిగో ఈ చట్టం తీసుకొస్తున్నాం... దీనికి అందరూ కట్టుబడాల్సిందే అంటే ఒక్కోసారి కుదరకపోవచ్చు. ఆ సంస్కరణ అంతిమంగా ఎంతవరకు ప్రయోజనదాయకం అన్నదే ముఖ్యం. ఆడపిల్లల వివాహ వయోపరిమితిని ప్రస్తుత 18 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు పెంచుతూ చట్టం తీసుకురావాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయం మంచిచెడ్డలు ఈ సందర్భంగా చర్చనీయాంశం. 'బాలికావధు' అనే హిందీ టీవీ సీరియల్ కొన్నేళ్ల క్రితం ఎంత సంచలనం సృష్టించిందో మనకు తెలుసు. బాల్యవివాహ వ్యవస్థ దుష్ఫలితాలను విస్తృతంగా చర్చించడం ద్వారా సామాజిక చైతన్యం కోసం వివిధ మాధ్యమాల ద్వారా ఇలాంటి ప్రయత్నాలెన్నో జరుగుతున్నాయి. బాల్యవివాహాల కారణంగా బాలికల శారీరక, మానసిక ఆరోగ్యాలే కాకుండా కుటుంబ, సామాజిక, ఆర్థిక స్థితిగతులూ తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నాయన్నది కాదనలేని సత్యం. అయినప్పటికీ ఈ దుర్వ్యవస్థ... దురవస్థ కొనసాగుతూనే ఉంది. భారతదేశంలో బాల్యవివాహాల మీద ఐక్యరాజ్యసమితి బాలల నిధి సంస్థ 2019లో వెలువరించిన నివేదిక ప్రకారం– ఇండియాలోని బాలికా వధువుల సంఖ్య 22 కోట్లకు పైమాటే. ప్రపంచం మొత్తమ్మీద మూడోవంతు బాల్యవివాహాలు భారత్‌లోనే జరుగుతున్నాయి. దేశంలో పెళ్లి అయిన 20–24 ఏళ్లలోపు యువతుల్లో దాదాపు 23.3శాతం 18 ఏళ్లలోపే మూడుముళ్ల బంధంలో చిక్కుకొన్నవారేనని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే–5 (2019–21) స్పష్టం చేసింది. బాల్యవివాహాలు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో 27శాతం, పట్టణాల్లో 14.7శాతం మేరకు జరుగుతున్నాయి. చిన్నప్పుడే పెళ్లి చేయడమంటే అమ్మాయిలను శారీరకంగా, మానసికంగానే కాకుండా ఆర్థికంగా కూడా ఎదగనీయకుండా నిరోధించడమే. వివాహ వయసుతో ఆడపిల్లల ఆరోగ్యం ముడిపడి ఉంది. తెలిసీ తెలియని వయసులో పెళ్లిచేసి, ఆడపిల్లలను కాపురానికి పంపడమంటే– ఆమె ఆరోగ్యంతో చెలగాటమాడటమే. పేదరికం, నిరక్షరాస్యత, అజ్ఞానం, కుటుంబపరమైన కొన్ని అనివార్యతలు, ఎదుగుతున్న ఆడపిల్లలకు కరవవుతున్న రక్షణ వంటివి తల్లిదండ్రుల్ని ఆ దిశలోకి నెడుతూ ఉండవచ్చు. ఏడు, ఎనిమిది తరగతులు దాటాక బడి మానేస్తున్న ఆడపిల్లల సంఖ్య గణనీయంగా ఉంటోందంటే అందుకు ముఖ్యకారణం, ప్రభుత్వ పాఠశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేక టాయిలెట్లు కూడా లేకపోవడమే. ఈ దురాచారం ఇంకా కొనసాగడంలో తన పాత్రను విద్యావ్యవస్థ దులపరించుకోజాలదు. ఎటుతిరిగి బాల్యవివాహ వ్యవస్థ బాలికల పాలిట బలిపీఠమవుతోంది. దేశంలో ప్రతి లక్ష జననాలకు 145 బాలింత మరణాలు సంభవిస్తున్నాయి. ప్రతి 1000 మంది శిశువుల్లో 30 మంది ఏడాది తిరగకుండానే మృత్యువాతపడి గర్భశోకం మిగిలిస్తున్నారు. 20 ఏళ్లలోపు ఆడపిల్లల్లో రక్తహీనత హెచ్చుస్థాయిలో ఉండటం, అంతకన్నా చాలా ముందుగానే వారి పెళ్లిళ్లు జరిగి, పిల్లల్ని కనడం వల్లే ఈ ఘోర కలి, బాలికల బలి కొనసాగుతోంది. బహుశా, దీనికి ముగింపు పలకాలన్నది కేంద్రం ఆలోచన కావచ్చు. ఈ విషయంలో మార్గనిర్దేశం చేయవలసిందిగా కోరుతూ 2020 జూన్‌లో జయాజైట్లీ అధ్యక్షతన ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్య వ్యవహారాలు) డాక్టర్ వీకే పాల్, వివిధ మంత్రిత్వశాఖల కార్యదర్శులు అందులో సభ్యులు. మహిళల పోషకాహారం, రక్తహీనత, ఇతర సామాజిక, ఆర్థిక అంశాలకు వివాహ వయసుకు గల సంబంధాలను పరిగణనలోకి తీసుకుని, ఆ కమిటీ పలు సిఫార్సులు చేసింది. వాటిని అనుసరించి ఆడపిల్లల వివాహ వయోపరిమితిని పెంచేందుకు సర్కారు ఇప్పుడు సిద్ధపడింది. చట్టబద్ధ వివాహ వయోపరిమితి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో విభిన్నంగా ఉంది. చైనాలో కనీస వివాహ వయసు పురుషులకైతే 22, మహిళలకు 20. అదే– ట్రినిడాడ్ టొబాగోలో కనీస వివాహ వయసులో వైవిధ్యం ఉంది. ముస్లిములకైతే– అబ్బాయిలకు 16, అమ్మాయిలకు 12 ఏళ్లే. అక్కడి హిందువులకు– అబ్బాయిలకు 18, అమ్మాయిలకు 14 ఏళ్లు. ఇంగ్లాండ్, వేల్స్‌లో తల్లిదండ్రుల అనుమతితో 16 లేదా 17 ఏళ్ల యువతీయువకులు పెళ్లాడవచ్చు. ఆస్ట్రేలియాలో చట్టపరమైన అనుమతి తీసుకుని 16 ఏళ్లలోపే పెళ్లిచేసుకోవచ్చు. అమెరికాలో మరీ విడ్డూరం. అక్కడి 44 రాష్ట్రాల్లో 18 ఏళ్లలోపే పెళ్లి చేసుకునే అవకాశం ఉంది. 6 రాష్ట్రాల్లో మాత్రమే కనీస వివాహ వయసు 18. సింగపూర్‌లో చట్టబద్ధ వివాహ వయసు 21. అత్యధిక దేశాల్లో అది 18 కావడం గమనార్హం. ముస్లిం పర్సనల్ లా ప్రకారం– వయసుకు రాగానే– అంటే 15 ఏళ్లు లేదా ఆ లోపున అమ్మాయికి పెళ్లి చేయవచ్చు. భారత రాజ్యాంగంలోని 21వ అధికరణ ప్రకారం– పెళ్లి చేసుకోవడం, కుటుంబాన్ని ఏర్పరచుకోవడం మౌలిక హక్కు కిందకే వస్తుంది. సుప్రీంకోర్టు సైతం పలుమార్లు ఈ విషయాన్ని నొక్కి చెప్పింది. కానీ, ఆ వివాహం అన్నది నిర్దిష్ట చట్టాలు, సంప్రదాయాలకు అనుగుణంగానే జరగాల్సి ఉంటుంది. నియమనిబంధనల్ని పాటించాల్సి వస్తుంది. విభిన్న మతాలు, వాటికి వేర్వేరు వైయక్తిక (పర్సనల్) చట్టాలు ఉన్నప్పుడు, ఆయా మతాల్లో సొంత చట్టాలు ఆచారాలకు అనుగుణంగా వివాహాలు జరుగుతున్నప్పుడు అందర్నీ కలుపుకుని ఒకే దారిలో సాగడమనేది అంత సులువేమి కాదు. హిందువులకు సంబంధించి 1929 నాటి బాల్యవివాహాల నిరోధక (శారద) చట్టం ప్రకారం వివాహ వయసు అమ్మాయిలకు 14, అబ్బాయిలకు 18. 1978లో దాన్ని సవరించి వివాహ వయోపరిమితిని అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 ఏళ్లకు పెంచారు. ఇక, ముస్లిముల వివాహాలు షరియా చట్టం ప్రకారం జరుగుతాయి. ఒకవిధంగా అవి ఒప్పంద వివాహాలు. అమ్మాయికి 15 ఏళ్ల వయసు ఉంటే సరిపోతుంది. క్రైస్తవుల విషయంలో 1872 నాటి ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ వర్తిస్తుంది. దాన్ని అనుసరించి అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్ల వయసుంటే చాలు పెళ్లి చేయవచ్చు. 1936 నాటి పార్శీల వివాహ, విడాకుల చట్టం సైతం పెళ్లికి పిల్ల వయసు 18, పిలగాడి వయసు 21 ఉంటే చాలంటోంది. ఇలాంటప్పుడు– అందరికీ సమానంగా వర్తించే వివాహ చట్టం తేవడం, దాన్ని అమలు చేయడం ఎలాగన్నది చిక్కు సమస్యే. ముస్లిములు, క్రైస్తవులు తదితర మతవర్గాల వివాహ చట్టాలను సైతం సవరిస్తే తప్ప ముందుకెళ్లలేరు. అది అంత సునాయాసం కాదు. ఈ మార్గంలో అవరోధాలు, చట్టపరమైన ప్రతిఘటనలు తప్పకపోవచ్చు. ముఖ్యంగా ముస్లిం పర్సనల్ లాను దాటి ముందుకు వెళ్లడం కష్టం. ముస్లిం పర్సనల్ లా ప్రకారం 17 ఏళ్ల అమ్మాయి వివాహం చెల్లుబాటు అవుతుందని పంజాబ్–హరియాణా హైకోర్టు 2021 ఫిబ్రవరిలో తీర్పు ఇవ్వగా, పర్సనల్ లా కన్నా లైంగికపరమైన నేరాల బారి నుంచి బాలల్ని కాపాడేందుకు ఉద్దేశించిన 2006 నాటి ప్రత్యేక చట్టమే కీలకమని, అదే చెల్లుబాటు అవుతుందంటూ వేర్వేరు కేసుల్లో కర్ణాటక, గుజరాత్ హైకోర్టులు స్పష్టం చేశాయి. మైనర్ అమ్మాయిని పెళ్లి చేసుకోవడమంటే వైవాహిక అత్యాచారానికి పాల్పడటమేనని భారత సుప్రీంకోర్టు 2017లో చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకొని, తాజా చట్టం విషయంలో కేంద్రం ఏవిధంగా ముందడుగు వేయగలదన్నది ఆసక్తికరం. ఉమ్మడి చట్టం తెచ్చినా, దాన్ని అమల్లోకి తీసుకువచ్చినా బాల్యవివాహాలకు అడ్డుకట్ట పడుతుందా అన్నది వేరే చర్చ. చట్టాలు తీసుకురావచ్చు, వాటి ప్రకారం శిక్షలూ అమలు జరపవచ్చు. కానీ బలవంతంగా సంస్కారం నేర్పలేరు కదా! నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు, ఆర్థిక స్వాతంత్ర్యం, సాధికారత, జీవిత భాగస్వామిని సొంతంగా ఎంచుకునే స్వేచ్ఛ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి, అన్నివిధాలా అమ్మాయిలకు అగ్రప్రాధాన్యం కల్పించినప్పుడే నిజమైన సామాజిక పరివర్తన సాధ్యం. చట్టం అందుకు ఒక సాధనం మాత్రమే!

# రాజకీయ సంకల్పంతోనే.. కనీస మద్దతు ధర సాధ్యం

జాతీయ స్థాయిలో వ్యవసాయ రంగం చుట్టూ అల్లుకొన్న వివాదాలు ఇప్పట్లో వీడేట్లు లేవు. పార్లమెంట్‌లో ఆమోదించిన మూడు వివాదాస్పద సాగు చట్టాలను బేషరతుగా రద్దు చేస్తున్నట్లు నవంబర్ 19న నరేంద్ర మోదీ ప్రకటించినప్పటికీ, ఏడాది కాలంగా దేశ రాజధాని సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతు సంఘాలు ఉద్యమం విరమించలేదు సరికదా... మరో ప్రధాన డిమాం డ్‌పై పట్టుబట్టాయి. అన్ని పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర ప్రకటించాలని, లేదంటే ఉద్యమం విరమించ మని కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశాయి. పోరాడి తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నది ప్రజాస్వామ్యంలో నిజమే గానీ అన్ని పంటల ఎంఎస్‌పీకి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించినట్లయితే రైతాంగ సమస్యలు పరిష్కారం అవుతాయా? వ్యవసాయ శాస్త్రజ్ఞుడు ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ 2006లో సూచించిన విధానంలో ప్రధాన పంటలకు సి2ం50 శాతంతో కనీస మద్దతు ధర నిర్ణయించాలన్న డిమాండ్‌ను మరుగునపర్చి.. ప్రస్తుతం కొనసాగుతున్న ఎంఎస్‌పీకి చట్టబద్ధత కోరడం వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమిటి? సాగు చట్టాలను రద్దు చేయడం వరకు ఆహ్వానించదగినదే అయినప్పటికీ.. ఉద్యమాన్ని చల్లార్చడా నికే తప్ప రైతాంగ సమస్యల పరిష్కారానికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న దాఖలాలు కనపడటం లేదు. 2014 ఎన్నికల ముందు బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తామనీ, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామనీ ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చిన కొన్ని రోజులకే బాణీ మార్చింది. స్వామినాథన్ కమిషన్ పేర్కొన్న విధానంలో అమలు చేస్తే వినియోగదారుడిపై అధికభారం పడుతుంది కనుక ఆ పద్ధతితో 'ఎంఎస్‌పీ ఇవ్వం' అని కరాఖండీగా చెప్పడమే కాదు... ఆ మేరకు సుప్రీంకోర్టులో ఓ అఫిడవిట్ కూడా దాఖలు చేసింది. పైగా, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదించే పంటల ఉత్పత్తి ఖర్చులను కేంద్ర ప్రభుత్వం తక్కువచేసి చూపడమో, తిరస్కరించడమో చేస్తూ... తక్కువ స్థాయిలో మద్దతు ధరలను నిర్ణయిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించే ఎంఎస్‌పీలో శాస్త్రీయత పాళ్లు 1% కూడా లేవని చెప్పడం అతిశయోక్తి కాబోదు. హెక్టారు వ్యవసాయ సాగుకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ కూలీల భత్యం, వ్యవసాయ పనిముట్లు, యంత్రాలకు చెల్లించే అద్దె మొత్తం, రైతు కుటుంబ సభ్యులు భూమిలో చేసిన శ్రమ, భూమి కౌలు ధర, సొంత పెట్టుబడి పెట్టినపుడు దానిపై వచ్చే వడ్డీ... వీటన్నింటిని కలిపి మద్దతు ధర నిర్ణయించాలని స్వామి నాథన్ కమిషన్ సిఫార్సు చేయగా... వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘం (సీఏసీపీ) కొన్ని అంశాలనే పరిగణనలోకి తీసుకొని ఆ ధరలనే సిఫారసు చేయడం, వాటినే కేంద్రం ఆమోదించడం ఓ తంతుగా ఇన్నేళ్లూ నడిచి పోతోంది. ఈ విధానం రైతులకే కాదు ఎవరికీ ఆమోద యోగ్యం కాదు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి పంటల సాగు వ్యయాలు తీసుకొని వాటిని కలిపి జాతీయ సగటుగా లెక్కించి కనీస మద్దతు ధరను నిర్ణయిస్తున్నారు. దీనివల్ల సాగు ఖర్చు ఎక్కువగా ఉండే దక్షిణాది రాష్ట్రాల రైతాంగానికి అన్యాయం జరుగుతోంది. దేశం మొత్తాన్ని 4 లేదా 5 జోన్లుగా విభజించి, జోన్ల వారీగా కనీస మద్దతు ధరలను లెక్కించాలన్న హేతుబద్ధ సూచనను కూడా పరిగణనలోకి తీసుకోవడం లేదు. పంటల ఉత్పత్తి ఖర్చులను అంచనా వేయడానికి, వాటికి మద్దతు ధరలు నిర్ణయించడానికి 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం రమేష్‌చంద్ కమిటీని నియమించింది. ఆ కమిటీ దాదాపు ఏడాది తర్వాత, కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక 23 సూచనలతో ఓ నివేదిక సమర్పించగా దానిని బుట్టదాఖలా చేశారు. 2018%--%19 నుంచి ఎఫ్2ం50 శాతం విధానంలో మద్దతు ధరను అమలు చేస్తూ... అదే స్వామినాథన్ సూచించిన ఎంఎస్‌పీ అంటూ నమ్మబలికారు. దేశంలో 51 రకాల ప్రధాన పంటలు పండుతోంటే కేంద్ర ప్రభుత్వం 14 నుంచి 23 రకాల పంటలకు మాత్రమే అరకొరగా కనీస మద్దతు ధరను నిర్ణయిస్తోంది. కనీస మద్దతు ధరలు సక్రమంగా లభించని కారణంగా దేశ రైతాంగానికి సాలీనా రెండున్నర లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లుతోందని వివిధ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో వ్యవసాయోత్పత్తుల విలువలో గరిష్టంగా 25 శాతం మేర వివిధ సబ్సిడీల రూపంలో రైతులకు అందిస్తుండగా, భారతదేశంలో అన్ని రకాల సబ్సిడీలు 4 శాతం మించడం లేదు. కనీస మద్దతు ధరలు కూడా మిగతా దేశాలతో పోలిస్తే ప్రపంచ మార్కెట్‌లో 17 శాతం తక్కువగా ఉన్నట్లు ఓఈసీడీ (ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్) వ్యవసాయ నివేదిక తెలియజెప్పింది. ఈ నేపథ్యంలో స్వామినాథన్ కమిషన్ కనీస మద్దతు ధరలను సి2ం50 శాతం ప్రకారం ఇవ్వాలని, అప్పుడే రైతులకు ప్రయోజనం కలుగుతుందని దాదాపు 15 ఏళ్ల క్రితమే స్పష్టం చేసింది.

# కోవిడ్ వ్యాక్సినేషన్, ఓటీఎస్, థియేటర్లు తనిఖీలు, స్పందన, తదితర అంశాలపై జూమ్ కాన్ఫరెన్స్



కొవ్వూరు,ప్రజాపాలన ప్రతినిధి : ఒమీక్రాన్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా కొవ్వూరు డివిజన్ పరిధిలోని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకొనేలా 100 శాతం లక్ష్యాలను నిర్దేశించుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. మల్లిబాబు ఆదేశించారు. గురువారం కొవ్వూరు డివిజన్ లోని తహసీల్దార్ లు, ఎంపిడిఓ లతో కోవిడ్ వ్యాక్సినేషన్, ఓటీఎస్, థియేటర్లు తనిఖీలు, స్పందన, తదితర అంశాలపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మల్లిబాబు మాట్లాడుతూ, డివిజన్ పరిధిలోని కోవిడ్ రెండో డోసు వ్యాక్సిన్ వేసుకోవలసిన వారు సుమారు 28 వేల మంది వరకు ఉన్నారన్నారు. సగటున ప్రతి మండలం లో రెండువేల మంది వరకు వ్యాక్సినేషన్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. డివిజన్ పరిధిలో తొలి డోసు వేసుకుని స్థానికంగా అందుబాటులో లేకపోవడం, రెండో డోసు ఎప్పుడు తీసుకోవాలో తెలియకపోవడం, బదిలీ, తదితర కారణాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరికి ఫోను చేసి వ్యక్తిగతంగా వివరాలు తెలుసు కోవాలని, ఇందుకు సచివాలయ వాలంటీర్లు కి ఫోన్ నెంబర్ లను ఇచ్చి రాబోయే 24 గంటల్లో పూర్తి సమాచారం తెలుసుకొని నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు. థియేటర్ తనిఖీ ల నివేదిక లపై నిర్ణిత పట్టికలో నివేదిక సమర్పించాలని తహసిల్దార్ లను ఆర్డీవో ఆదేశించారు. సంబంధించిన తహసీల్దార్ లు వారి మండలం లోని థియేటర్ లను తనిఖీ చేసి ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు నిర్వహణ సక్రమంగా ఉందో లేదో చూసి, చెక్ లిస్ట్ ప్రకారం రిపోర్ట్ తయారు చేసి, జాయింట్ కలెక్టర్ అడ్రస్ చేస్తూ, ఆర్డీవో కి నివేదిక పంపాలన్నారు. ఆ సందర్భంలోనే తనిఖీలు చేసే సమయంలో మార్గదర్శకాలు పాటించని, ఉల్లంఘించిన వారిపై తీసుకునే చర్యలు పై సిఫార్సు చెయ్యాల్సి ఉందన్నారు . ప్రతి ఒక్కరూ స్పందన ఫిర్యాదు లతో ఇతర ప్రాధాన్యత అంశాలపై, పనులపై దృష్టి సారించాలని, నల్లా కలెక్షన్స్, ఆర్ ఆర్ యాక్ట్ తదితర లక్ష్యాలను పూర్తి చెయ్యాల్సి ఉందన్నారు. నవశకం పోర్టల్ లో ఉన్న మీ మీ మండలాల్లో ఏఏ శాఖలకు చెందిన పెండింగ్ ఫిర్యాదులుపై దృష్టి పెట్టి, సంబంధించిన శాఖలతో సమీక్ష నిర్వహించాలని, తదుపరి జిల్లా కలెక్టర్ వారి సమీక్ష లో ఈ అంశాలపై వివరాలు తెలియచెయ్యాల్సి ఉంటుందన్నారు.

## సంది రెడ్డి ఆంజనేయులు కుటుంబానికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)నాదెండ్ల మండలం, అప్పాపురం గ్రామంలోని సందిరెడ్డి ఆంజనేయులు మృతి చెందినారు. వారి పార్థివదేహానికి పువ్వులు వేసి నివాళులర్పించి, వారి అంతిమ యాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , నెల్లూరి హరిబాబు ,మండల కార్యదర్శి మస్తాన్ వలి, రాష్ట్ర రైతు నాయకులు గుర్రం నాగపూర్ణచంద్రరావు , పలువురు గ్రామ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఫైరొజ్ తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కమలమ్మ



బద్వేల్,ప్రజాపాలన ప్రతినిధి : టౌన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఫైరొజ్ తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను ఆదరించిన మాజీ ఎమ్మెల్యే శ్రీమతి పి.యం. కమలమ్మ మరియు ఏపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ . వారితో పాటు ఎస్ ఎమ్ బాషా బద్వేల్ టౌన్ వర్కింగ్ ప్రెసిడంట్, కమల్ ప్రభాస్ బద్వేల్ నియోజక వర్గ ఇంఛార్జి మరియు ఖాదర్ భాషా టౌన్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23:గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో సెమి క్రిస్మస్ వేడుకలు వాకర్స్ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలోవేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలోపాల్గొనడం చాలా సంతోషంగా ఉందని వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవరపల్లి విక్టర్ బాబు అన్నారు ప్రేమ త్యాగనికి చిహ్నం క్రిస్మస్ పండుగ అని అన్నారు కుల మత భేదంలేకుండా అందరూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందనీ అన్నారు ఈ కార్యక్రమానికి గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎప్పుడూ ప్రేమను, కరుణను, క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు. ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని ఆమె అన్నారు.వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నిడమర్తి నాగేశ్వరావు,వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ చిల్లపల్లి శ్రీనివాసరావు, వాకర్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ ముక్కామల సుబ్బారావు, వాకర్స్ ఫౌండర్ సభ్యుడు టి.యస్.ఆర్కే.ప్రసాద్, డిస్ట్రిక్ట్ గవర్నర్ కే.యన్.బాబూరావు,మానవతా వాది సీతారాం, పాస్ట్ ప్రెసిడెంట్ రోటరీ క్లబ్ అద్యక్షుడు చిమట రామారావ్, ట్రెజరర్ డా.సిహెచ్.చంద్రశేఖరరావు, బాలకృష్ణ,కరాటే మాస్టర్ వెంకట్రావు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరిస్తే సమాజంలో అంతా మంచే జరుగుతుంది: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ బాబు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)క్రైస్తవులు క్రిస్మస్ పర్వదినం కంటే ముందే నిర్వహించుకునే సెమీ క్రిస్మస్ వేడుకలను మాదిగ చర్మకారుల డప్పు కళాకారుల దండోరా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో యెరూషలేము ప్రార్ధన మందిరం దైవ సేవకులు యడ్లపల్లి యెహోను కె.మనోజ్ లు అత్యంత వైభవంగా నిర్వహించుకొనడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ బాబు అన్నారు. యడ్లపాడు గ్రామంలోని పోపూరి రామారావు కాలనీ ఫస్ట్ లైన్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆత్మీయ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతియేటా యడ్లపాడు గ్రామంలో నిర్వహించుకునే సెమీ క్రిస్మస్ వేడుకల్లో నేను పాల్గొనడం దేవుని ఆశీర్వాదం అని అన్నారు,అయితే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ప్రియతమా నాయకులు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు గారు రావలసి ఉన్న కొన్ని అనివార్య కారణాల వల్ల సమయాభావం లేనందు వలన రాలేక పోయారని చెప్పారు. అనంతరం. 300 మంది మహిళకు చీరలు, దుప్పట్లు, దైవ సేవకులు 25 మందికి బట్టలు పంపిణీ చేసి, బోజనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా విచ్చేసిన, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి జగదీష్ బాబు, బండారు నాగరాజు,లకు మాదిగ చర్మకారుల డప్పు కళాకారుల దండోరా నియోజకవర్గ కన్వీనర్ బండారు రవీంద్ర, కో కన్వీనర్ జుజ్జు విరేష్, మండల కన్వీనర్ కాకని రోశయ్య,పట్టణ కన్వీనర్ సలికినిడి నాగరాజు, ధనరాజ్ పల్లి యేసు, పోస్టర్లు యడ్లపల్లి రాంబాబు, ధనరాజ్ పల్లి లెవీ,మార్టూరు అంబేద్కర్ కాలనీ పాస్టర్ మల్లవరపు జానుబాబు, చిలకలూరిపేట క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి బ్రేనార్డ్, అడపా కోటేశ్వరరావు, తదితర సంఘ కాపరులు ఆత్మీయంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## శ్రీ దత్తసన్నిధిలో ప్రత్యేకపూజలు,పేదలకు అన్నదానం



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణ ములోని సుబ్బయ్యతోట లోగల శ్రీ దత్త సాయి అన్నదాన సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యములో వేంచేసి యున్న శ్రీ దత్త సాయి సన్నిధిలో ప్రత్యేక అభిషేక పూజలు జరిగాయి,అనంతరం దాతల సహకారంతో 100 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి మాట్లాడుతూ గత 11 సంవత్సర ము ల నుంచి దాతల సహకారంతో పట్టణ ప్రజల సహాయ ,సహకారంతో ప్రతి గురువారం అన్నదానం చేస్తున్నామని,ఆకలిగా ఉండి గురువారం దత్తసాయిసన్నిధి లో వచ్చిన వారికి ఆకలి తీరుస్తున్న దాతలకు కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరిహనుమతురావు,మానేపల్లి సుధాకర్ తదితర భక్త బృందం పాల్గొన్నారని తెలిపారు.

## దేశ పౌరులపై సైన్యాన్ని వినియోగిస్తున్న కేంద్రం వైఖరికి న్యూడెమోక్రసీ నిరసన




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : నాగాలాండ్ పౌరులను కాల్చిచంపిన సైన్యాధికారులను శిక్షించాలని సీపీఐ ఎమ్.ఎల్ న్యూడెమోక్రసీ విజయవాడ నగర కార్యదర్శి కె.పోలారి అన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్రం సైన్యానికి అపరిమిత అధికారాలను కట్టబెట్టిన సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దు చేయాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ మొగల్ రాజపురం న్యూడెమోక్రసీ కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలారి మాట్లాడుతూ నాగాలాండ్ జాతుల పోరాటాన్ని అణిచివేసేందుకు దాడులకు తెగబడుతున్న సైన్యం డిసెంబర్ 4న ఆరుగురు బొగ్గు గని కార్మికులతో పాటు 11 మంది పౌరులను కాల్చి చంపిన సైన్యాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాలతో పాటు కాశ్మీర్ వంటి రాష్ట్రాలలో సైన్యానికి ప్రత్యేక అధికారాలు కట్టబెట్టి పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. ఈ పేరుతో రాష్ట్రాలపై పెత్తనం సాగిస్తున్నది విమర్శించారు. దేశ సరిహద్దులను కాపాడుటకు వినియోగించాల్సిన సైన్యాన్ని ఇలా దేశ అంతర్గత వ్యవహారాలలో ఉపయోగించడం ఎంతమాత్రం తగదన్నారు. వెంటనే సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ నాయకులు పి.పద్మ, కె.దుర్గ, ఇఫ్టూ నాయకులు ముని శంకర్, పి.ప్రసాదరావు, పిడీఎస్యూ నాయకులు ఏ.రవిచంద్ర, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక లక్ష మైలు రాయిని దాటిన మారుతి సుజుకి సూపర్ క్యారీ




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దేశంలోని అత్యంత శక్తియుతమైన మిని-ట్రక్ మారుతి సుజుకి సూపర్ క్యారీని మార్కెట్లో విడుదల చేసిన కేవలం ఐదేళ్లలోనే ఒక లక్ష క్రమబద్ధమైన యూనిట్ విక్రయ రికార్డుతో ఇటీవల కొత్త మైలురాయిని నెలకొల్పింది. దీనిలోని 4-సిలిండర్ ఇంజిన్ అందిస్తున్న భారతదేశంలోని ఏకైక మిని-ట్రక్ సూపర్ క్యారీ దక్షతతో సరుకుల రవాణా వాహనాల అవసరం ఉన్న వాణిజ్య వినియోగదారుల వైవిధ్యమయ అవసరాలను పరిష్కరిస్తుంది. పెట్రోలు, సిఎన్‌జి ఎంపికలు రెండింటిలోనూ అందుబాటులో ఉన్న మారుతి సుజుకి సూపర్ క్యారీని భారతదేశానికి ప్రత్యేకంగా మిని-ట్రక్ వినియోగదారుల ప్రత్యేక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేశారు. ఈ మైలురాయి గురించి మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ సీనియరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) శశాంక్ శ్రీవాత్సవ మాట్లాడుతూ సూపర్ క్యారీని తేలికపాటి వాణిజ్య వాహన వలయంలో ద్వితీయ అత్యుత్తమ విక్రయాలను కలిగిన మిని-ట్రక్కుగా నిలిపినందుకు వినియోగదారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

## జనసేన పార్టీ నాయకులు పసుపులేటి సాయి ఆధ్వర్యంలోఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)జనసేన పార్టీ నాయకులు పసుపులేటి సాయి ఆధ్వర్యంలో గణపవరం నాలుగో వార్డు అంబేద్కర్ నగర్ నందు సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోట రాజా రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తోట రాజా రమేష్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి శాంతి సందేశాన్ని అందిస్తాయని, ప్రతి ఒక్కరూ ఒకరి పట్ల ఒకరు క్రీస్తు చూపించిన ప్రేమ, శాంతి, సహనం మరియు దయ గుణం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి సమత సైనిక్ దళ్ జిల్లాఉపాధ్యక్షుడు వ%శీ%జా ముత్తయ్య పాల్గొని జనసేన పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం దాయకమని అన్నారు. స్థానిక సంఘపాస్టర్ ప్రార్థన చేసి, కేక్ కట్ చేయించారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి సుభాని, కోటేశ్వరమ్మ, గోపి, మునీర్, లీల కిషోర,సుబ్బారావు, పటాన్ ఖాదర్ భాష,యోబు, మల్ల కోటి,అమరేశ్వరి, నాగార్జున,సాయి బుజ్జి, సాతులూరి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి. యమ్. యస్. అనుబంధ సంస్థ ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సి. పి. ఐ అనుబంధ సంస్థలో చేరిక




నరసరావుపేట. ప్రజాపాలన : విద్యుత్ రంగంలో అనేక కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలకు అనుబంధం గా ఉన్నాయి అని చెప్పుటలో సందేహం లేదు. కీలకమైన విద్యుత్ రంగంలో బిజెపి అనుబంధ సంస్థగా ఉన్న కార్మిక విభాగం భారతీయ మాజ్దూర్ సంఘ్ దీని అనుబంధ సంఘాల లో ఒకటైన విద్యుత్ శాఖా లో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి.445 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.గురు బ్రహ్మము తన పదవికి రాజీనామా చేసి సి. పి. ఐ అనుబంధ సంస్థ ఐన ఎ. ఐ. టి. యూ. సి లో చేరారు. కీలకమైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ విధంగా చేయడం వల్ల ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఆందోళన చెందుతున్నారు ఒక వైపు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోఉండగా రాష్ట్రంలో బిజెపి అనుబంధ కార్మిక సంఘాల బలోపేతం దిశగా రాష్ట్ర భారతీయ మాజ్దూర్ సంఘ్ పనిచేయడలేదు అనే అంశానికి ఇదే నిదర్శనం. బి. యమ్. యస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నవ శ్రవణ్ కుమార్ న్యాయ వాద వృత్తి రీత్యా రాష్ట్ర లో అనుబంధ సంఘాల నాయకుల సమస్యలు కూడా పట్టించుకోకుండా ఉండటంతో నే రాష్ట్ర నాయకులు వీడిపోతున్నారు అని,గతంలో కూడా బోజరాజు బి. యమ్. యస్ నాయకత్వం లో పనిచేసి,కార్మికుల సమస్యలపై బి. యమ్ .యస్ నాయకులు పట్టించుకోకుండా ఉండటంతో అప్పట్లో భోజరాజు కూడా రాజీనామా చేసి వేరొక కార్మిక సంఘం లో చేరారు అని సమాచారం. ఏది ఏమైనా ఇతర పార్టీల కార్మిక సంఘాల తో పోల్చితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ మాజ్దూర్ సంఘ్ బలోపేతం ఐయ్యే పరిస్థితి కూడా లేదు. ఈ అంశంపై రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు దృష్టి పెట్టినప్పుడు మాత్రమే కీలకమైన విద్యుత్ శాఖ లో కార్మిక సంఘం బలపడుతుంది అనుట లో సందేహం లేదు.

## 30మంది పేద విద్యార్ధులకు రూ.2లక్షల విలువైన సైకిళ్లు పంపిణీ



చిలకలూరిపేట: (ప్రజాపాలన ప్రతినిధి)అసిస్ట్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని పండరీపురంలో ఉన్న భారతరత్న ఇందిరాగాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించేందుకు దూరప్రాంతాల నుంచి వస్తున్న 30మంది విద్యార్ధులకు ఆర్ ఆర్ డిఎఫ్ సంస్థ సహకారంతో రూ.2లక్షల విలువైన 30 సైకిళ్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిలకలూరిపేట మునిసిపల్ కమిషనర్ రవీంద్ర, చైర్‌పర్సన్ షేక్ రఫాని, డీఈ అబ్దుల్ రహీంలు అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు సేవాతత్పరతను కొనియాడారు. అసిస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. కార్యక్రమంలో హైస్కూలు ఎస్ఈసీ చైర్మన్ వై.సుజాత, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరెక్టర్‌లు జె.కృష్ణహరీష్, ఎం.విష్ణుప్రియ, అసిస్ట్ , మేలుకొలుపు సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.15 లక్షల విలువ చేసే గంజాయిని ధ్వంసం చేసిన ఎస్ ఈ బీ అధికారులు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి) మండలం యడవల్లి వద్ద గురువారం వివిధ కేసులలో పట్టుబడిన రూ.15 లక్షల విలువ చేసే గంజాయిని ధ్వంసం చేసిన ఎస్ ఈ బీ అధికారులుగుంటూరు, తెనాలి, నరసరావుపేట పరిధిలో 53 కేసులో పట్టుబడిన 750 కిలోల గంజాయిని కోర్టు ఇన్వెంటరీ అనంతరం కాల్చివేసిన అధికారులుపాల్గొన్న ఎస్ ఈ బీ జేడీ బిందు మాధవ్, నెల్లూరు డీసీ హేమంత్ నాగరాజ్, గుంటూరు ఏసీ శ్రీనివాస రావు.తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

నరసరావుపేట.ప్రజాపాలన : స్థానిక ప్రకాష్ నగర్ లోని హెచ్ ఓ సి



ఆఫీసులో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ జుడిషియల్ మై స్టేట్ శ్రీమతి రాజ్యలక్ష్మి, రిటైర్డ్ ఏఎస్ఐ పోలీస్ పావని పాల్గొన్నారు. క్రిస్మస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా సమయంలో హెచ్ ఓ సి సంస్థ ఎంతోమంది నిరుపేదలను ఆదుకున్నారని అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ రవి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పై పోరాటంలో హైరిస్క్ గ్రూపులో తో మరియు సంఘాలలో హెచ్ ఓ సి తన పాత్రను గొప్పగా పోషించిందని అన్నారు. కోఆర్డినేటర్ అపర్ణ మాట్లాడుతూ తూ అన్ని రకాలుగా అండ దండాలు అందిస్తున్న సంస్థ హెచ్ ఓ సి అని అన్నారు. కిడ్నీ కేర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అబ్బాస్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు హెచ్ ఐ వి వారికి వస్తుంటాయని వారికి వైద్యం అందించడంలో ముందుంటామని అన్నారు .సంస్థ డైరెక్టర్ ఆనంద్ బెంజిమెన్ సతీమణి సమతా మాధురి చేతుల మీదుగా సంస్థ ఉద్యోగస్తులకు, సభ్యులకు నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు.

## స్పోర్ట్స్ గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు



గుంటూరు. ప్రజాపాలన :జనవరి 08, 09 తేదీల్లో పెదకాకాని వద్ద గల ఎస్ పి వి జిల్లా పరిషత్ స్కూల్ అవరణంలో జరిగే.. 40వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ గుంటూరు - 2021 కు సంబంధించిన పోస్టర్స్ ను నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు ఆవిష్కరించారు. 40 ఏళ్ల పై బడిన వారిలో ఉత్తేజం నింపేందుకు నిర్వహిస్తున్న ఈ స్పోర్ట్స్ కు సంబందించిన గోడ ప్రతులను గురువారం గుంటూరు, %యఎ% కాలేజ్ రోడ్ లోని ఎంపీ పార్టీ కార్యాలయంలో.. అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, గుంటూరు జిల్లాకు సంబంధించి ప్రెసిడెంట్ బాలస్వామి, గౌరవ అధ్యక్షులు చక్రపాణి, అసోసియేషన్ సెక్రెటరీ కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరయ్య, వైస్ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

### పురాతన విగ్రహం విక్రయిస్తూ పట్టుబడిన అంతరా ష్ట ముఠా



నందిగామ డిసెంబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల కాలంలో పురాతన విగ్రహాలకు డిమాండ్ ఎక్కువ గా పెరుగుతున్న సందర్భంలో కొంతమంది వ్యక్తులు దాన్ని క్యాష్ చేసుకోవాలని కటకటాల పాలు అవు తున్నారు అలాంటి ఘటన ఒకటి చోటు చేసుకున్నది వివరాల్లోకి వెళితే నందిగామకు చెందిన మెట్టపల్లి వేణు గోపాల్ అనే ఒక మెడికల్ షాప్ నిర్వాహకులు కొంతకాలం క్రితం గౌతమ్ బుద్ధుడు పంచ విగ్రహాన్ని క ఐదేళ్ల క్రితం గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో గుర్తుతె లియని వ్యక్తుల వద్ద ఐదు లక్షలకు కొనుగోలు చేసా దుతను అశించిన ఫలితం రాకపోవడంతో విగ్రహాన్ని ఇతరులకు విక్రయించి డబ్బులు సంపాదించాలని కొం త మందితో చేతులు కలిసిన మూడు నెలలు గా ప్ర యత్నించిన ఏలా విక్రయించాలో తెలియక కొంత మంది ముఠా గా ఏర్పడి విగ్రహాన్ని కోటి రూపాయల కు అమ్మి వచ్చిన డబ్బును అందరు కలిసి పంచుకో వాలని పథకం వేశారు.కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పో లీసులు గుర్తుపడతారని తెలంగాణ రాష్ట్రం సూర్యా పేట ను కేంద్రంగా ఎంచుకున్న ముఠా సభ్యులుసూర్యాపేట బస్టాండ్ ఆవరణలో విగ్రహం గురించి మా ట్లాడుతూ హడావుడి చేస్తుండగా గుర్తించి పోలీసు లు పట్టుకున్నారు.నిందితుల నుండి 26.4 కేజీల గౌత మ బుద్ధుడి విగ్రహం, కాటా, ఇన్నోవా కారు, పదకొం డు సెల్ ఫోన్లు, డబ్బులు లెక్కించేమిషన్ ను పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు.విగ్రహం విలువ సుమా రు 30 లక్షల వరకు ఉండవచ్చని పోలీసులు తెలి పారు.

### బలవంతంగా వసూలు చేయడం అన్యాయం: ఎస్. మల్లి



కావలి డిశంబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి :కావలి రూరల్ మండలం రాజువారి చింతల పాలెం లో గల అంబేద్కర్ పొదుపు గ్రూపు నుండి బ్యాంక్ అధికారులు బలవంతంగా డబ్బులు వసూలు చేయడం అన్యాయం అని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ సీనా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రాజువారి చింతల పాలెం లో గల అంబేద్కర్ పొదుపు గ్రూపు 20 మంది మహిళలు క్రాప్ లోను తీసుకుని ఉన్నారని తెలిపారు. పొదుపు గ్రూపు లో అప్పులన్నీ కట్టిన ఇప్పటికీ క్రాప్ లోన్ ల సొమ్ము మినహాయించుకుని మిగతా పొదుపు సొమ్ము ఇస్తామని బ్యాంకర్లు చెప్పడం అన్యాయం అని తెలిపారు. మొత్తం పొదుపు సొమ్మును ఇవ్వాలని వారు కోరారు. క్రాప్ లోన్ లకు కుదుపులకు సంబంధం లేనప్పటికీ వాటికి ముడిపెట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. పేద బలహీన వర్గాల నుంచి విడిపించుకుని డబ్బులు వసూలు చేయడం ఏమిటని ఇది అన్యాయమని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన సున్నా వడ్డీ డబ్బులు కూడా అలాగే చేసుకుంటున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో రత్నమ్మ ,మాలకొండ అమ్మ, లక్ష్మీదేవి, సుగుణమ్మ, యమునా తదితరులు పాల్గొన్నారు.

# పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : దేశ చరిత్రలో నిరంతర సంస్కరణ శీలిగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిరస్థాయిగా నిలిచిపోతారని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. శ్రీ పాములపర్తి వేంకట నరసింహారావు వర్ధంతి సందర్భంగా సత్యనారాయణపురంలోని శివాజీ కేఫ్ సెంటర్ వద్ద స్థానిక కార్పొరేటర్ శర్వాణీ మూర్తితో కలిసి ఆ మహనీయునికి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దేశ సమగ్రాభివృద్ధికి పీవీ నరసింహారావు అందించిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మల్లాది విష్ణు ప్రసంగిస్తూ ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన దార్శనికుడు పీవీ ని కొనియాడారు. 1991 జూన్ 21న ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక మంత్రిగా మన్మోహన్‌సింగ్‌లు బాధ్యతలు చేపట్టింది మొదలు దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే పనిలో పడ్డారన్నారు. ఆర్థిక, విద్య, భూ పరిపాలన తదితర రంగాలలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టి, అమలు చేసిన సంస్కరణల ఫలితాన్ని నేడు దేశప్రజలు అనుభవిస్తున్నారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. భావితరాలకు ఆయన సేవలను స్మరించుకునే విధంగా సత్యనారాయణపురంలో ఆ మహనీయుని విగ్రహ ఏర్పాటుకు సంకల్పించినట్లు వెల్లడించారు. దీనిపై కౌన్సిల్ లో ఇప్పటికే తీర్మాణం జరిగిందని.. త్వరలోనే కార్యరూపం దాల్చనుందని తెలియజేశారు. స్థల గుర్తింపు విషయంలో కాస్త జాప్యం జరిగినట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది పీవీ జయంతి నాటి కల్లా విగ్రహ నిర్మాణాన్ని పూర్తిచేసి.. గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే విధంగా ఆలోచన చేస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం పేదలకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ మేయర్ జంధ్యాల శంకర్, రాష్ట్ర బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కొప్పవరపు బలరామ్, వర్తక సంఘం సెక్రటరీ గోపాలకృష్ణ, ప్రముఖులు డా.జి.వి.పూర్ణచంద్, శిశ్లా రామలింగమూర్తి, ఉప్పు రంగబాబు, దమ్మాలపాటి చంద్రశేఖర్, మైలవరపు రాము, యల్లాప్రగడ సుధీర్, డివిజన్ కోఆర్డినేటర్ దోనేపూడి శ్రీను, నాయకులు శనగవరపు శ్రీను, కోలవెన్ను కొండ, చల్లా సుధాకర్, కొల్లూరు రామకృష్ణ, ఆర్.మల్లిక్, శిశ్లా సీతారామ్, వరిమి హరిప్రియ, తాడికొండ నాగలక్ష్మి, తాడంకి భాస్కర్, కొప్పవరపు మారుతి, సనత్, పార్టీ శ్రేణులు, పీవీ అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమి క్రిస్మస్ వేడుకలు



నరసరావుపేట. ప్రజాపాలన :సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మనుషులు మధ్య వ్యత్యాసాలు కూడా పెరుగుతుండడం చూస్తుంటే మనిషి ఆలోచనా విధానం తిరోగమనం వైపు పయనిస్తోందని అర్థమౌతుంది.ఇలాంటి సందర్భం లోనేక్రీస్తు ఉపదేశాలు మార్గం నిర్దేశం చేస్తాయని ,ప్రేమ సహనమే క్రిస్మస్ సందేశమని నరసరావుపేట మండలతహశీల్దార్ ఆర్ రమణా నాయక్ అన్నారు.ఏపీపీటీడీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్నరసరావుపేట డిపో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.రైస్ కార్డు ఉన్న కూడా రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు సొంతఇళ్ళు లేక పోతే ప్రభుత్వం ఇళ్ళు స్థలం ఇస్తుందన్నారు.నిన్ను వలె నీపొరుగు వాణ్ణి ప్రేమించమనడం మానవతా నినాదమని అదే ప్రపంచాన్ని ముందుకు నడిపిస్తుందని విశిష్ట అతిథిగా హాజరైన రీజనల్ డిప్యూటీ సీఎంఇ జి.శరత్ బాబు అన్నా రు.మరొక విశిష్ట అతిథిగా విచ్చేసిన నరసరావుపేట డిప్యూటీసీటీఎమ్ వై. రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా టైము లో వలసకార్మికులను స్వస్థలాలకు పంపించడంలో ఆర్టీసీ కృషి అమోఘమైనది అని ప్రశంసించిన ఎం ఆర్ లో గారికి ధన్యవాదాలు చెప్పారు. . సమాజంలో ప్రేమ ఉంటేనే ఇది సాధ్యం అవుతుంది అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ హ్యాపీ క్రిస్మస్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు కె.కె.రావు, సెక్రటరీ ఎం.చిన్న, కమిటీ సభ్యులుసైదులు జి.వీరయ్య,జె రామారావు,పి.రవికుమార్,సురేష్,కేసును పిల్లి శ్రీను ,జె.సురేష్,గ్యారేజీ సిబ్బంది ప్రవీణ్,ఆర్ రాజు పాల్గొన్నారు.సభాధ్యక్షులు గా జి రవికుమార్ వ్యవహరించగా వందన సమర్పణ పి వై కొండలు చేశారు.

# మిర్చి రైతులను ఆదుకోండి

పెనుగంచిప్రోలుడిసెంబర్23(ప్రజాపాలనప్రతినిధి)పెనుగంచిప్రోలు మండలంలో గల పలు గ్రామాలలో సి



పిఐ పార్టీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు పర్యటిం చారు,ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కా ర్యదర్శి కె.వి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలకు పైగా రైతులు మిర్చి పంటను వేశారు. ఇ ప్పుడు మిర్చి పంట వేసిన రైతులు తమ పంటకు తా మర, నల్లిపురుగు సోకి రైతులు అనేక రకాలుగా ఇ బ్బంది పడుతున్నారు. ఒక సంవత్సరం క్రితం వరకు ఈ పురుగు యొక్క ఉధృతి కొద్దిగా ఉండేది కానీ ఈ సంవత్సరం పురుగు యొక్క ఉద్ధృతి నూటికి 90 శా తం కంటే అధికంగా ఉండటం వలన పంట పూర్తిగా నాశనమైపోయింది. ఒక పెద్ద విపత్తు అనేది మిర్చి పండించే రైతు ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఎదుర్కొం టున్నాడని తెలిపారు. ప్రాంతాల వారీగా చూస్తే ఒక ఎకరాకు ఒక లక్ష నుండి ఒక లక్షా ఎనభై వేల రూపా యల వరకు మిర్చి పంటకు ఒక రైతు ఖర్చు చేశారని, ఎంత ఖర్చు చేసినా పంటకు నష్టం తీవ్రంగా ఉండడం వలన దీని నుండి ఎలా బయట పడాలని రైతులుఆందోళన చెందుతున్నారని విజ్ఞప్తి చేశారు. 2005వ ఈ సంవత్సరం నుండి క్రమంగా ఈ పురుగు ఉధృతి పెరుగుతూ ఇప్పుడు తీవ్ర దశకు చేరుకుందని అన్నారు. శాస్త్రవేత్తలు గాని, వ్యవసాయ శాఖ అధికారులు గాని ,హార్టికల్చర్ వారు గాని, అటు కేంద్ర ప్రభుత్వం వారు ,ఇటు రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా మిర్చి పంట రైతులను ఆదుకోవడంలో చర్యలు తీసుకోవడంలో వి ఫలమయ్యారనిఈసందర్భంగాతెలియజేశారు.శాస్త్రవేత్తలు కూడా ఈ పురుగుకు క్రిమి సంహారక మందుల ను కనుక్కోవడంలో, రైతులకు అవగాహన కల్పించ డంలో విఫలమయ్యారని అన్నారు,రైతులు ఇకనైనా ఆలోచించి ఈ పంటను తీసివేసి ఇ ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి అని అటువైపుగాతమ ఆలోచనలకు అడుగులు వేయాలని రైతులకు పలు సూచనలు చేశారు. పంట వేసి నష్ట పోయిన రైతుల కు ఈ పరిస్థితి నుండి బయట పడేలా ఎకరాకు 50 వే ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఈ సమస్య 7, 8 రాష్ట్రాలకు సంబంధించినది కాబట్టి దీనిని జాతీయ విపత్తుగా భావించి కేంద్రము తక్షణమే దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సం దర్భంగా డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్,జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్నిడి ఎలమంద రావు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చుం దూరు సుబ్బారావు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకు లు వల్లం కొండా బ్రహ్మం, జగ్గయ్యపేట నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ఇంటూరి నాగేశ్వరరావు, నియోజక వర్గ రైతు సంఘం అధ్యక్షులు ఛాట్ల లక్ష్మయ్య, కనక పూడి బాబురావు, వేల్పుల కాంతయ్య, మాజీ సర్పం చ్ ఆళ్ల రోజా లక్ష్మి, ఆళ్ల అంజి, జిల్లేపల్లి చిన్న తదిత రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)మున్సిపల్ పాఠశాలల యందు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అనంతరం ఐరన్ టాబ్లెట్స్ ను వైద్యసిబ్బంది ద్వారా పంపిణీ కార్యక్రమం చేపట్టారు.మున్సిపల్ ప్రాథమిక పాటశాల సూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావు.ఆశాకార్యకర్త యన్ రాజేశ్వరి పట్టణంలోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థినీ, విద్యార్థులకు అందజేశారు.వ్యక్తి ఆరోగ్యపరిరక్షణకై కొన్నిసూచనలుచేశారు. అందరూ తప్పక కోవిడ్ జాగ్రత్తలు పాటించాలన్నారు. చేతులు భోజనానికి ముందు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని. క్రమం తప్పకుండా గోర్లుకత్తిరించు కోవడం. ఆవాసప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకోవడం,చేయాలని ఐరన్ లోపం లేకుండా ఉండాలంటే పాలు,ఆకుకూరలు,కాయగూరలు తప్పక తీసుకోవాలన్నారు. పాఠశాల విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఐరన్ లోపంతో బాధపడకూడదని రాష్ట్రప్రభుత్వం అన్ని పాఠశాలల విద్యార్థులకు ప్రతీ సంవత్సరం రెండు సార్లు ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేస్తుందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుకె.సుధ,ఉపాధ్యాయులు.ఎ.నీలిమ,టి.కుమారి.పాల్గొన్నారు.



## సంపూర్ణ గృహహక్కు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నరసాపురం, డిసెంబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) :జగనన్న సంపూర్ణ గృహహక్కువన్‌టైమ్ సెటిల్మెంట్ పథకంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకొనేలా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టాలని శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు, సబ్ కలెక్టర్ సి విష్ణుచరణ్ అన్నారు. మండలంలోని సీతారామపురం సౌత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం జరిగిన మండలస్థాయి జగనన్న సంపూర్ణ గృహహక్కు పదకం కార్యక్రమాన్ని శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు, సబ్ కలెక్టర్ విష్ణుచరణ్ తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నరసాపురం మండలంలోని సుమారు 500 మంది లబ్ధిదారులకు దస్తావేజులను అందజేశారు. ఈ సంధర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ద్వారా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు తమఇళ్లపై సర్వ హక్కులను ప్రభుత్వం ద్వారా రిజిస్టర్ దస్తావేజులు పొందేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకం ద్వారా అవకాశం కల్పించారని అన్నారు. పేదప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు రుసుముతో ఏకకాలంలో చెల్లించిన వారికి రుణమాఫీతో పాటు స్థిరాస్తిపై సర్వహక్కులు కల్పించాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈపథకానికి శ్రీకారం చుట్టిందని ఆయన వివరించారు. గతంలో గృహనిర్మాణ సంస్థ ద్వారా రుణాలుపొంది ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులు తిరిగి రుణాలు చెల్లించలేక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వారికి వన్ టైం సెటిల్మెంట్ ద్వారా వారికి గృహహక్కు కల్పించాలని గొప్ప ఆలోచన చేశారన్నారు. గ్రామాల్లో నిర్మాణం జరిగిన గృహాలకు సంపూర్ణ గృహహక్కు కల్పించడం ద్వారా వారి సొంత అవసరాలకు బ్యాంకులనుండి రుణంపొంది అత్యవసర సమయంలో ఉపయోగించుకోవచ్చని ఆయన అన్నారు. వాస్తవ విషయాలను ప్రజలకు తెలిసేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని అన్నారు. జగనన్న సంపూర్ణ గృహ పథకంలో నర్సాపురం నియోజకవర్గంలో 5228 మంది లబ్ధిదారులను, నర్సాపురం మండలంలో 2573 మంది లబ్ధిదారులను గుర్తించారని ఇంకా ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈపథకంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వదంతులను నమ్మవద్దని శాసన సభ్యులు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. సబ్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు ముందుగా ఓటిఎస్ లో లబ్ధి చేకూర్చాలని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులు సమన్వయం చేసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు%జూ%.1983 నుంచి 2011 వరకూ వివిధ గృహనిర్మాణ పథకాల ద్వారా రుణాలు పొంది ఇళ్లు నిర్మించుకున్నవారికి, ఒన్‌టైమ్ సెటిల్మెంట్ ద్వారా ఆయా ఇళ్లు, స్థలాలను తమ పేరుమీద రిజిష్టర్ చేసుకొనే గొప్ప అవకాశాన్ని ఈపథకం కల్పిస్తుందని, దానిపై సంపూర్ణ హక్కులు కలుగుతాయని వివరించారు. అతి తక్కువ రుసుంతోనే, శాశ్వత హక్కును పొందవచ్చునని రిజిష్ట్రేషన్ అనంతరం తమఇంటిని లేదా స్థల డాక్యుమెంట్ తో అవసరమైతే బ్యాంకులో రుణాలు పొందేందుకు కూడా అవకాశం ఉంటుందనే విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, ఎంపీడీవో శివ ప్రసాద్ యాదవ్, గృహనిర్మాణ శాఖ డిఈ పిచ్చయ్య, ఏఈ రవీంద్ర, ఏపీఎం పిప్పళ్ల పద్మ, ఏఎంసి చైర్మన్ కొల్లాబత్తుల రవికుమార్, జెడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, జే వి ఆర్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, దొంగ మురళీకృష్ణ, జాన్ కెన్నెడీ తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ చార్ట్ లో లేని విధులు మాకు అప్పచెప్పొద్దు



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23:ఉంగుటూరు మండలం ఉంగుటూరు సచివాలయాలల్లో పని చేస్తున్న అందరూ సంక్షేమ %డ% విద్యా కార్యదర్శులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి కె జ్యోతి గారి ని కలిసి తమకు తమ మాతృ శాఖ అయిన సాంఘిక సంక్షేమ శాఖ వారు మా జాబ్ చార్ట్ జి ఓ ఎం ఎస్ 107 ప్రకారము మాకు ఉన్న విస్తృతమైన జాబ్ చార్ట్ కె పరిమితం చేసి ,వాటిలో లేని పనులు మాకు అసైన్ చేయవద్దని , గౌరవ ఉప సంచాలకులు వారు జారీ చేసిన సర్క్యులర్ పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## అక్కాయిపాలెంలో శుభకార్యానికి హాజరైన ఆమంచి



వేటపాలెం(ఒంగోలు) : వేటపాలెం మండలం, అక్కాయపాలెంపంచాయతీ పరిధిలోని, లక్ష్మి పురం గ్రామంలోని, గుత్తి గణేష్ కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమములో, చీరాల నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని,చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమము లో ఆమంచితోపాటు, యర్రాశంకర్, దిడ్ల సుజ్ఞానరావు, బూదే వెంకటేశ్వర్లు, బట్ట శ్యాంసుందరం, గలబా వెంకట్రావు , గవిని పాండు , కొమ్మనబోయిన అన్నమయ్య, మద్దిబోయిన శివాజీ , జంగిలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అన్నదాత లేకుంటే మన గమనం లేదు

### విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



గుంటూరు. ప్రజాపాలన : గుంటూరు, ఎల్ఐసీ కాలనీ లోని విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు అన్నదాత ఆవశ్యకతను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. రైతే రాజు అని రైతు లేకపోతే మన మనుగడ సాధ్యం కాదని పేర్కొన్నారు. సమాజం లో అన్ని రంగాల వారికి గుర్తింపు దక్కుతుంది గాని, రైతు శ్రమకు, కష్టానికి తగిన గుర్తింపు లేదని అన్నారు. వ్యవసాయంలో రైతులకు ఉపకరించే పరికరాలు, విధానాల అభివృద్ధిపై యువత దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా కళాకారులు ఆలపించిన జానపద గీతాలు, నృత్యాలు అలరించాయి. స్కూల్ సిబ్బందికి నిత్యావసరాలను అందజేశారు.

## ఆర్టీసీ బస్సుల కొరత - ప్రయాణికుల ఇబ్బందులు



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23 :కృష్ణా జిల్లా నూజివీడు ఆర్టీసీ లో బస్సు సర్వీసులు చాలా తక్కువగా ఉండటం వలన ప్రయాణికులు , ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు . ఉదయం 8 .20 నుండి 9 .00 వరకు నూజివీడు నుంచి విజయవాడ వెళ్లుటకు ఒక్క బస్సు లేకపోవటంతో ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు . సమయానికి విధులకు హాజరు కాలేకపోతున్నామని వాపోతున్నారు . ఈరోజు డిపో మేనేజర్ తో మాట్లాడినా సరియైన సమాధానం రాలేదని చెబుతున్నారు . పల్లెవెలుగు బస్సులు పెట్టి నాన్ స్టాప్ డబ్బులు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు . టిక్కెట్ రూ. 55 /- తీసుకుంటున్నారు . కండిషన్ లో లేని బస్సులు నడుపుతున్నారు . ఎవరికి చెప్పిన చర్యలు తీసుకోవడం లేదని ప్రయాణికులు తెలిపారు . గంటలు తరబడి బస్సుల కోసం ఎదురుచూస్తున్నామని ప్రయాణికులు వాపోతున్నారు .

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ద్విచక్రవాహనం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 23: ఉంగుటూరు మండలం తేలప్రోలు చెన్నై కలకత్తా జాతీయ రహదారిపై ఏలూరు వైపు నుంచి విజయవాడ వైపు వెళ్తున్న ఓ ద్విచక్రవాహనం అగి ఉన్న లారీని గట్టిగా ఢికొట్టారు. ఇదే సమయంలో ద్విచక్రవాహనం వెనుక వస్తున్న మరోక ప్రమాదం చూసి కారు నడుపుతున్న వ్యక్తి సడన్ బ్రేకులు వేయటంతో కారు అదుపు తప్పి రోడ్డు అవతల వైపు పడింది. స్థానికుల సమాచారం అందుకున్న. అత్కూరు పోలీసులు , హైవే అంబులెన్స్ ప్రమాద స్థలానికి చేరుకుని బైక్ ప్రమాదం లో గాయపడిన ఇద్దరు క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ద్విచక్రవాహనం నడుపుతున్న వ్యక్తి హెల్మెట్ ధరించటం వల్ల లారీని గట్టిగా ఢికొట్టిన ఏటువంటి తీవ్ర గాయాలు తగలకుండా చిన్న దెబ్బలతో బయటపడ్డారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన.ఇద్దరు హనుమాన్ జంక్షన్ పోలీసు స్టేషన్ సమీపంలో నివాసం ఉండే బిస్కిల్లా , జయంత్ గా అత్కూరు పోలీసులు గుర్తించారు.

## నేడు బగళాముఖీ అమ్మవారిని దర్శించుకోనున్న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ



చందోలు(పిట్టలవాని పాలెం)ప్రజాపాలన: స్వయంభువుగా ప్రసిద్ధిగాంచిన పదవ శతాబ్దానికి పూర్వమే గల శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకోవడానికి భారతదేశ సర్వోన్నత న్యాయస్థానిఅధిపతి జస్టిస్ ఎన్వి రమణ ఈ నెల 24వ తేదీ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు విచ్చేయనున్నారు.ఈ సందర్భంగా అయన సందర్శన ఏర్పాట్లను డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతితో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కమిషనర్ హరిజవహర్లాల్, గుంటూరు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, జిల్లా ఎస్పీ విశాల్ గున్ని, తెనాలి సబ్ కలెక్టర్ నిధి మీనాలు గురువారం చందోలు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.బాపట్ల, పొన్నూరు కోర్టు సూపర్నెంట్లు, ఆర్ అండ్ బి ,రెవెన్యూ, పంచాయతీ శాఖల వారు తమ తమ డిపార్ట్మెంట్ల పరిధిలో ఎలాంటి ఏర్పాట్లు చేయాలో తెలుసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి గుంటూరు, అసిస్టెంట్ కమిషనర్ మహేశ్వరరెడ్డి గుంటూరు, డిప్యూటీ ఇంజనీర్లతో కలిసి ఆలయానికి విచ్చేసి చీఫ్ జస్టిస్ రాకకు సంబంధించి చేయవలసిన ఏర్పాట్లన్నీ కార్యనిర్వాహణాధికారి జి. నరసింహమూర్తికి ఆదేశాలు జారీ చేస్తూ పలు సూచనలు చేశారు.శుభ్రత స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని పూజా కార్యక్రమాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జరిపించాలని ఆదేశించారు.ఆ సమయంలోనే ఈ అతిథులు వచ్చిన సందర్భంగా చందోలు గ్రామపంచాయతీ సర్పంచ్ విజయ గౌరీ దేవి మునీర్, మండల అధ్యక్షులు బాజీ ఆర్ అండ్ బి డైరెక్టర్ హుస్సేన్ అనుసరించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో జీ నరసింహమూర్తి మాట్లాడుతూ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ విచ్చేయుచున్న సందర్భంగా వారికి దేవాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు అత్యున్నత స్వాగత ఏర్పాట్లు పూర్ణకుంభం వేద స్వస్తితో ఆలయ ప్రదక్షణం జరిపి శ్రీ అమ్మవారికి విశేష అర్చన అయిన తర్వాత శ్రీ అమ్మవారి దివ్య సన్నిధిలో విశేష హోమ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా జరిపి ఆ తర్వాత వేద పండితుల ఆశీర్వచనం చేయించి వారు ఆలయానికి విచ్చేసిన జ్ఞాపికగా ఒక దేవత వృక్షాన్ని వారి చేతుల మీదుగా నాటించడం జరుగుతుందని తెలియజేశారు.

# క్రీడాకారులకు పుట్టినిల్లు విజయవాడ నగరం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సీఎం కప్ పోటీల నిర్వహణలో భాగంగా అజిత్ సింగ్ నగర్లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన సెంట్రల్ నియోజకవర్గ స్థాయి పోటీలను డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకం చేతబట్టి మార్చ్ ఫాస్ట్ తో విద్యార్థినీ, విద్యార్థులు.. స్కౌట్స్-గైడ్స్ విన్యాస భంగిమలో సమర్పించిన గౌరవ వందనాన్ని మల్లాది విష్ణు స్వీకరించారు. అనంతరం హాకీ, హ్యాండ్ బాల్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. మానసిక వికాసానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని ఈ సందర్భంగా మల్లాది విష్ణు తెలిపారు. విద్యార్థి దశ నుండే యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. క్రీడలతో పోటీతత్వం, సృజనాత్మకత అలవడుతుందన్నారు. మన రాష్ట్రానికి మంచి పేరు తెచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. క్రీడా రంగంలో రాణించిన వారికి ఉద్యోగ అవకాశాలు, నగదు బహుమతులతో పాటు భూమిని కూడా ప్రభుత్వం కేటాయిస్తుందని తెలిపారు. గడిచిన రెండున్నరేళ్లలో ఎంతో మంది క్రీడాకారులను సీఎం జగన్మోహన్ రెడ్డి ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఎందరో క్రీడాకారులు అంతర్జాతీయ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని చెప్పుకొచ్చారు.ప్రభుత్వ ఉద్యోగాలలోనూ, ఉన్నతస్థాయి విద్యా కోర్సులు చదివేందుకు క్రీడా రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని మల్లాది విష్ణు గారు తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉద్యోగాలలో క్రీడాకారులకు 2 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. జీవో నెం. 74 ని కూడా తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా 2019-20, 2020-21 సంవత్సరాలలో 2,500 మంది పలు ప్రభుత్వ శాఖలలో ఉద్యోగావకాశాలు పొందినట్లు వెల్లడించారు. అంతేకాకుండా పాఠశాలల్లోని క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయుటకు కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు. విజయవాడ నగరమంటేనే క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు అభివర్ణించారు. వారి స్ఫూర్తితో యువత క్రీడలలో విజయాలు సాధించాలన్నారు. క్రీడాకారులకు కావలసిన సదుపాయాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం, నగర పాలక సంస్థ సహకారంతో సమకూర్చడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలో క్రీడాకారులకు మరింత సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మాకినేని బసవపున్నయ్య స్టేడియం అభివృద్ధికి రూ. 60 లక్షల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని క్రీడాకారులు అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ జి.శ్రీనివాస్, హ్యాండ్ బాల్ స్టేట్ సెక్రటరీ పెనుమత్స సత్యం రాజు, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, హాఫీజుల్లా, దేవిరెడ్డి రమేష్ రెడ్డి, నందెపు సురేష్, అఫ్రోజ్, హుస్సేన్, పీటీలు శ్రీధర్ రెడ్డి, వర్మ, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వక్తల పిలుపు




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి :దేశంలో పౌరుల ప్రాథమిక హక్కుల పై విద్యార్థి దశ నుండే అవగాహన ఏర్పరచుకుని మంచి సమాజాన్ని నిర్మించాలని జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాట్రగడ్డ సురేష్ పిలుపునిచ్చారుజాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కామన్ మ్యాన్ పౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అమలాపురం మిరియం కళాశాలలో ప్రిన్సిపల్ నల్ల తమ్మఈశ్వరరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సురేష్ మాట్లాడుతూ దేశంలో ప్రజలందరూ వినియోగదారులేనని ప్రజలు నిత్యజీవితంలో అనేక వస్తువులు వినియోగించుకుంటున్నారని ఆ క్రమంలో వస్తు సేవల వినియోగంలో వినియోగదారుల హక్కుల చట్టాన్ని ఉపయోగించుకుని న్యాయం పొందాలని వివరించారు వస్తువు ఎక్కడ కొన్నప్పటికీ ఆవు సేవలో



లోపం ఏర్పడితే జిల్లా వినియోగదారుల కమిషన్లో కేసు వేసి నష్టపరిహారం పొందే హక్కును జాతీయ వినియోగదారుల హక్కుల చట్టం 2019 ద్వారా వచ్చిందని తెలిపారు వస్తువుల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు ఆహార పదార్థాల తయారీలో అనేక రకములుగా కల్తీ జరుగుతుందని ఆ విషయంలో చైతన్యం కలిగి జాగ్రత్త పడవలసిన అవసరాన్ని వివరించారు ఫుడ్ ప్యాకెట్లపై తయారీదారులు పేరు ఫోన్ నెంబరు అడ్రస్ తయారు చేసిన తేదీ గడువు చూసుకుని కొనాలని తేడా వస్తే సంబంధిత అధికారులు లేక కన్స్యూమర్ పోరాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు.పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతి రావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వినియోగదారుల హక్కుల చట్టం మరియు ఇతర చట్టాలు హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ప్రతి పౌరుడు బాధ్యతగా తన హక్కులు తెలుసుకొని విధులను నిర్వర్తిస్తే మెరుగైన సమాజాన్ని నిర్వహించవచ్చని అన్నారు నేటి విద్యార్థులు ప్రజల హక్కులు ప్రాథమిక విధులు పై అవగాహన ఏర్పరచుకుని భావిభారత పౌరులుగా నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని ఆకాంక్షించారు.కామన్ మ్యాన్ పౌండేషన్ అధ్యక్షులు కాశీ చంద్రమౌళి మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరచడం కోసం వినియోగదారుల హక్కుల చట్టం సమాచార హక్కు చట్టం మానవ హక్కులు అమలుపై తమ సంస్థ కృషి చేస్తుందని విద్యార్థులందరూ సమాజ ప్రగతికి కృషి చేయాలని అన్నారు. సదస్సు అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలకు సురేష్ విపులంగా వివరిస్తూ జవాబులు చెప్పారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డిగ్రీ మరియు ఇంటర్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసిస్ట్ సంస్థ సామాజిక సేవలు ప్రశంసనీయం: చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి



చీరాల(ఒంగోలు) : అసిస్ట్ సంస్థ సామాజిక సేవలు ప్రశంసనీయమని, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి అన్నారు.వేటపాలెం మండలం దేశాయిపేట లోని అసిస్ట్ కార్యాలయంలో జరిగిన, హైస్కూల్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ,చీరాల నియోజకవర్గంలో అసిస్ట్ వారి అభివృద్ధి కార్యక్రమాల ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించి, అసిస్ట్ నిర్వాహకులను అభినందించారు. అసిస్ట్ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, నియోజకవర్గంలోని హైస్కూల్ విద్యార్దులకు సైకిళ్ళ పంపిణీ చేశారు.అనంతరం వర్షాల వల్ల దెబ్బతిన్న, చంద్రమౌళి నగర్ చేనేత మగ్గాల వారికి ఆర్థిక చేయూత కార్యక్రమాల్లో, ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే బలరాం పాల్గొన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న, చంద్రమౌళి నగర్ లోని మగ్గాలకు, చేనేత కార్మికులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణ మూర్తి మాట్లాడుతూ, పదిమందికి సహాయం చేయాలని, సమాజానికి తమ వంతు, స్వచ్ఛందంగా సేవ చేస్తున్న, అసిస్ట్ సంస్థ సామాజిక సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి , యువనాయకులు కరణం వెంకటేష్ ,అసిస్ట్ డైరెక్టర్ జాష్టి రంగారావు, డా. అమృతపాణి,చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఎంపీడీఓ నేతాజీ, వేటపాలెం ఎం.ఇ.ఓ సుబ్రమణ్యం, మాచర్ల మోహనరావు,చీరాల ఎం.ఇ.ఓ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మీక్ ఆరాధన డయాసిస్ ఆంధ్రప్రదేశ్ రీజినల్ బిషప్‌గా, పట్టెం డేవిడ్ మనోహర్ నియామకం



చీరాల(ఒంగోలు) : ఆత్మీక్ ఆరాధన ఇంటర్నేషనల్ డయాసిస్ ద్వారా, చీరాల లో సుమారు 27 సంవత్సరాల నుండి, దేవుని సేవ చేయుచున్న, ది గ్లోరి మినిస్ట్రీస్ పాస్టర్ పట్టెం డేవిడ్ రాజు రెండవ కుమారుడు, పట్టెం డేవిడ్ మనోహర్ ను ది 22.12.2021ఈ నెల 22 వ తేది నుండి, అధికార పూర్వకంగా,ఆంధ్ర ప్రదేశ్ రీజినల్ బిషప్ గా నియమించినట్టు, ఆ సంస్థ నేషనల్ డైరెక్టర్ బిషప్ జొన్నలగడ్డ విజయ్ కుమార్ తెలిపారు. విజయవాడలో జరిగిన బిషప్ ఆర్డినేషన్ మీటింగ్ లో, గౌరవ పురస్కారాన్ని మరియు పట్టా ను అందించారు. క్రైస్తవ సంఘ నాయకులకు,ఆత్మీక్ ఆరాధన డయాసిస్ ఎప్పుడు తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎటిఎ బైబిల్ కాలేజీ స్టేట్ రిఫ్రిజరేటెడ్ డాక్టర్ బిషప్ జొన్నలగడ్డ విజయ్ కుమార్ మరియు ఆర్చ్ బిషప్ విజయ్ రావు ,మాజీ క్రిస్టియన్ కార్పోరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, మరియు పట్టెం చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు!



చీరాల(ఒంగోలు) : ఒంగోలు నగరంలోని వెంగముక్క పాలెం నందు ఉన్న చర్చి ప్రాంగణంలో,సెమీ క్రిస్మస్ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఛైర్మన్ షేక్. ఖలీఫాతుల్లాబాషా పాల్గొని, కేకు కట్ చేసి, పిల్లలతో కలసి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్టియన్ సోదరసోదరీమణులకు, క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. లోక కళ్యాణం కోసం దేవుని కుమారుడైన యేసు ప్రభువు, మానవులను సన్మార్గంలో నడిపించుటకోసం, ఆయన ఎన్నో కష్టాలు పడ్డాడని, ఆయన మనందరి దేవుడని, ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.అనంతరం చర్చి నిర్మాణానికి సంబంధించి, 50 బస్తాలు సిమెంట్ ఇస్తూ, పేద వృద్ధమహిళలకు దుప్పట్లు, షాల్వలు పంచారు.ఈ కార్యక్రమంలో ఈ చర్చి ఫాదర్ నత్తనీయల్, స్థానిక నాయకులు చుండి శ్యామ్, తేళ్ల అరుణ్,అతంట్టి ఇర్నియా,డాక్టర్. ఏల్చురి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## "సెమిక్రిస్మస్ " వేడుకలు



చీరాల(ఒంగోలు) : చీరాల పట్టణంలో అంబేద్కర్ భవనంలో చీరాల మున్సిపల్ ఉద్యోగులు ఏర్పాటు చేసిన "సెమిక్రిస్మస్ " వేడుకల్లో ,శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి ,యువనాయకులు కరణం వెంకటేష్ పాల్గొని, కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,డా. అమృతపాణి, డి.ఇ. ఏసయ్య, వైస్‌ఛైర్మన్లు జైసన్‌బాబు, రామసుబ్బులు, కౌన్సిలర్లు , సిబ్బంది పాల్గొన్నారు. వేటపాలెం మండలం దేశాయిపేటలో, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య ఆధ్వర్యంలో, జరిగిన సెమి క్రిస్మస్ వేడుకలో, శాసనసభ్యులు కరణం బలరామకృష్ణ మూర్తి పాల్గోని, పాస్టర్లకు ,మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీయస్పీ శ్రీకాంత్, డా. అమృతపాణి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,సీఐ లు రోశయ్య, రాజమోహన్ రావు ,ఎస్ ఐ సురేష్, సంఘ పెద్దలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లాది విష్ణు ని కలిసిన ఏపీ ఫుట్ వేర్ మాన్యుఫ్యాక్చరర్స్ అండ్ డీలర్స్ అసోసియేషన్



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు ని ఏపీ ఫుట్ వేర్ మాన్యుఫ్యాక్చరర్స్ అండ్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఆంధ్రప్రభ కాలనీలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నూతన సంవత్సరం ఆరంభం నుండి రూ. 1000 లోపు పాదరక్షలపై 5 % నుంచి 12 % వరకు జీఎస్టీని పెంచాలని కేంద్రం నిర్ణయించిందని.. దీని వల్ల తాము ఎంతగానో నష్టపోతామన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని వినియోగదారులపై రూ. 145 కోట్ల వరకు అదనపు భారం పడుతుందని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు ఈ రంగంపై ఆధారపడి ఉన్న 300 మంది ఉత్పత్తిదారులు, 700 మంది హోల్ సేల్ వ్యాపారులు, 6,500 మంది రిటైల్ షాపు యజమానుల కుటుంబాలు కూడా ఉపాధి కోల్పోయి ఆర్థికంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే గారికి వివరించారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గే అవకాశం ఉందన్నారు. కనుక ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్రంతో సంప్రదింపులు జరిపి ప్రస్తుతం ఉన్న 5 % జీఎస్టీ యథాతథంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఏ రంగానికి నష్టం వాటిల్లదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు స్పష్టం చేశారు. ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి.. సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానన్నారు.



# మళ్లీ యాక్షన్ షురూ చేసిన కమల్!



కమల్ హాసన్ కథానాయకుడిగా 'విక్రమ్' సినిమా రూపొందుతోంది. కమల్ సొంత బ్యానర్లో భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మితమవుతోంది. ఈ సినిమాకి లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా చాలావరకూ చిత్రీకరణను జరుపుకుంది. చివరి షెడ్యూల్ కి చేరుకుంటూ ఉండగా కమల్ కరోనా బారిన పడ్డారు. దాంతో ఆయన కొంతకాలం పాటు ట్రీట్మెంట్ తీసుకుంటూ షూటింగుకి దూరంగా ఉండవలసి వచ్చింది. ఇప్పుడు ఆయన పూర్తిగా కోలుకున్నారు. అందువలన మళ్లీ ఈ సినిమా షూటింగును మొదలుపెట్టారు.తాజాగా ఈ సినిమా చివరి షెడ్యూల్ షూటింగును స్టార్ట్ అయింది. షూటింగు స్పాట్ లో లోకేశ్ కనగరాజ్ తో కలిసి కమల్ ఏదో సీన్ విషయంగా డిస్కస్ చేస్తున్న స్టిల్ ఒకటి వదిలారు. కమల్ కాంబినేషన్ లోని కొన్ని కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించనున్నారు. ప్రధాన పాత్రధారులంతా ఈ షెడ్యూల్లో పాల్గొంటున్నారు. ఈ సినిమాను వేసవిలో విడుదల చేయనున్నారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే ముందుకు వెళుతున్నారు. ఇంతకుముందు కమల్ చాలా యాక్షన్ మూవీస్ లో చేశారు. ఇక డిఫరెంట్ గెటప్స్ లో కనిపించడమనేది ఆయనకేం కొత్త కాదు. కానీ ఈ సినిమా వాటికి పూర్తిగా భిన్నమనేది ఆయన చెబుతున్న మాట.ఇంతకుముందు లోకేశ్ కనగరాజ్ నుంచి 'మానగరం' .. 'ఖైదీ' .. 'మాస్టర్' సినిమాలు వచ్చాయి. మొదటి రెండు సినిమాలు కూడా లోకేశ్ కి స్క్రీన్ ప్లే పై ఎంత పట్టు ఉందనేది చెబుతాయి. చాలా తక్కువ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షాన్ని కురిపించాయి. ఈ రెండు సినిమాలు చూసిన తరువాతనే విజయ్ ఆయనకి 'మాస్టర్' సినిమాను ఇచ్చాడు. ఈ రెండు సినిమాలు చూసిన తరువాతనే కమల్ 'విక్రమ్'ను ఆయన చేతిలో పెట్టారు. కమల్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే ప్రయత్నంలోనే లోకేశ్ కనగరాజ్ ఉన్నాడు. ముందుగా అనుకున్నట్టుగానే షెడ్యూల్స్ ను పూర్తి చేస్తూ ఆల్రెడీ కమల్ మనసు గెలుచుకున్నాడు.ఇక ఈ సినిమా నుంచి లోకేశ్ కనగరాజ్ వదిలిన కాన్సెప్ట్ వీడియో అందరిలో ఆసక్తిని రేకెత్తించింది. కొంతమందిని తన ఇంటికి విందుకు ఆహ్వానించిన కమల్ వాళ్లు వచ్చేలోగా అన్నీ సిద్ధం చేస్తాడు .. ఆయుధాలతో సహా. విందు జరుగుతూ ఉండగానే వాళ్లపై కాల్పులు జరిపేసి హతమారుస్తాడు. ఈ వీడియో .. కమల్ లుక్ అందరిలో ఉత్కంఠను పెంచాయి. ఇక విజయ్ సేతుపతి .. ఫహాద్ ఫాజిల్ .. నరేన్ ఈ సినిమాలో కీలకమైన పాత్రలను పోషిస్తున్నారు. వాళ్లంతా కూడా ఈ సినిమాను వేరే లెవెల్ కి తీసుకుని వెళతారనడంలో ఆశ్చర్యం లేదు. వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుందన్న మాట.

## సర్కారు వారి పాటకి ఇంకా అంత బ్యాలన్స్ ఉందా?

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ తో మొట్ట మొదటి సారిగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట". భారీ అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రాన్ని దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్నారు. మరి ఈ చిత్రం ఆల్రెడీ చాలా మేర షూటింగ్ ని కంప్లీట్ చేసుకున్న సంగతి అందరికీ తెలిసిందే.అందుకే మహేష్ ఇప్పుడు తనకి కీలక సర్జరీ కూడా చేపించుకున్నారు. మరి లేటెస్ట్ గా ఈ సినిమాపై ఓ టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాకి ఇంకా చాలా రోజులే షూటింగ్ బ్యాలన్స్ ఉందట. ఇండస్ట్రీ టాక్ ప్రకారం ఈ చిత్రానికి నెల రోజులకి పైగా షూట్ ఇంకా చెయ్యాల్సి ఉందట.ఆల్రెడీ ఫిబ్రవరి నెల నుంచి ఈ షూటింగ్ ని స్టార్ట్ చెయ్యాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మహేష్ కూడా అప్పటికి రెడీ అయ్యిపోనున్నారు. ఇక ఈ భారీ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్, 14 రీల్ ఎంటర్టైన్మెంట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# రజినీ నెక్స్ట్.. ఆ ముగ్గురిలో ఎవరితో?



రజినీకాంత్ అంటేనే స్టైల్. ఆయన పేరు తలచుకోగానే ముందుగా గుర్తొచ్చేది హుందాయైన నడక. ఆ తర్వాత తనదైన నవ్వు. తల ఎగరేయడం.. సిగరెట్ నోట్లో పెట్టుకోవడం.. సర్రున తిరిగి చూడటం.. కళ్లజోడు పెట్టుకోవడం.. ఆయన ఏం చేసినా స్టైల్గానే ఉంటుంది. ఈ స్టైలే ఒకప్పుడు రజినీకి ప్లస్. కానీ ఇప్పుడది ఆయన కెరీర్కి మైనస్ అవుతోంది.కొంతకాలంగా రజినీతో సినిమాలు తీసే డైరెక్టర్స్ అందరూ ఆయన స్టైల్నైన మేనరిజమ్స్నైన మాత్రమే దృష్టి పెడుతున్నారు. ఆయన్ని ఎంత బాగా చూపిద్దామా ఎంత గొప్పగా ఎలివేట్ చేద్దామా అనే తపనే తప్ప.. సూపర్ స్టార్ దొరికాడు ఆయనతో ఎంత మంచి సినిమా తీద్దామా అనే ధ్యాస వారిలో కనిపించడం లేదు. దీనివల్ల వరుస పరాజయాలు పలకరిస్తున్నాయి రజినీని. రీసెంట్గా వచ్చిన 'అన్నాత్తే' కూడా భారీ ఓపెనింగ్స్ అయితే రాబట్టింది కానీ టాక్ పరంగా చాలా పూర్ అనిపించుకుంది. రజినీలాంటి యూనివర్శల్ సూపర్స్టార్కి అదో పెద్ద హిట్టే కాదసలు.ఈ దెబ్బతో రజినీ కాస్త రూటు మారుద్దామా అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన ముందు ముగ్గురు దర్శకులు కథలు పట్టుకుని రెడీగా ఉన్నారు. వారిలో ఒకరు 'అన్నాత్తే' డైరెక్టర్ శివ. రెండోది రజినీతో 'పేట' తీసిన కార్తీక్ సుబ్బరాజ్. మూడో దర్శకుడు ఆర్.బాల్కి. ఈ ముగ్గురూ రజినీకి ఇటీవల స్టోరీస్ నేరేట్ చేశారట. వీరిలో ఎవరో ఒకరితో రజినీ నెక్స్ట్ సినిమా చేయబోతున్నారంటూ కోలీవుడ్ నుంచి వార్తలు అందుతున్నాయి. శివ మాస్ మసాలా ఎంటర్టైనర్స్ తీయడంలో దిట్ట. అందుకే అన్నాత్తే లాంటి ఫ్యామిలీ కాన్సెప్ట్లో కూడా వీర లెవెల్లో యాక్షన్ సీన్లు గుప్పించాడు. ఇక కార్తీక్ సుబ్బరాజు కూడా కంప్లీట్ యాక్షన్ ఎంటర్టైనర్స్ తీస్తాడు. ఇక మిగిలింది బాల్కి. అతని రూటే వేరు. చీనీ కమ్ పా ప్యాడ్మేన్ లాంటి డిఫరెంట్ జానర్స్ ట్రై చేస్తాడు. రజినీ కోసం కూడా ఓ సీరియస్ కాన్సెప్ట్నే తీసుకొచ్చాడని సమాచారం. యాక్షన్కి తావు లేకుండా కేవలం పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్గా ఉండే సబ్జెక్ట్ అట. రజినీ కనుక రూటు మార్చాలి అనుకుంటే బాల్కితో వర్క్ చేయడానికే ప్రయత్నించాలి. ఎందుకంటే మొదటి ఇద్దరూ కూడా రజినీకి ఎంత ఎలివేట్ చేయాలో అంత చేసేశారు. మళ్లీ వాళ్లతో పని చేస్తే రొటీన్ అయ్యే ప్రమాదం ఉంది. అలా అని బాల్కితో కూడా రిస్క్ లేకపోలేదు. రజినీ నుంచి కోరుకునే ఎంటర్టైన్మెంట్కి బాల్కి మేకింగ్ స్టైల్కి సింక్ కాకపోవచ్చు. అదే జరిగితే రజినీ ఫ్యాన్స్ కచ్చితంగా డిజప్పాయింట్ అవుతారు. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓ ఎక్స్ట్రార్డినరీ సబ్జెక్ట్ని రజినీకి తగ్గట్టు మార్చి ఎంటర్టైన్ చేయగలిగే దర్శకుడు కావాలి. అలాంటివాడి కోసం రజినీ వెతుకుతారా లేక ఈ ముగ్గురిలో ఒకరితో కమిటవుతారా అనేది చూడాలి.

## 'ఆచార్య' ను పాన్ ఇండియా వైడ్ ప్లాన్ చేస్తున్నారా..?

మెగా తండ్రీకొడుకులు చిరంజీవి - రామ్ చరణ్ కలిసి నటించిన తాజా చిత్రం "ఆచార్య". కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. కొణిదెల ప్రొడక్షన్స్ సమర్పణలో మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గతేడాది సమ్మర్ లోనే రిలీజ్ కావాల్సిన ఈ మూవీ కరోనా పాండమిక్ నేపథ్యంలో వాయిదా పడింది. చివరగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 4న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు ప్రకటించారు.అయితే 'ఆచార్య' చెప్పిన సమయానికి వచ్చే అవకాశం లేదంటూ సోషల్ మీడియాలో అనేక రూమర్లు వచ్చాయి. మేకర్స్ మాత్రం ముందుగా నిర్ణయించిన తేదీకే సినిమాని విడుదల చేస్తామని చెబుతున్నారు.రిలీజ్ డేట్ పై నిర్మాతలు ఇప్పటికే పలుమార్లు క్లారిటీ ఇచ్చినప్పటికీ.. ఈ మెగా మూవీ అనుకున్నట్లుగా ఫిబ్రవరి 4న విడుదలయ్యే అవకాశాలు తక్కువే అనే కామెంట్స్ ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్నాయి. దీనికి కారణం ఈ చిత్రాన్ని మల్టీలాంగ్వేజ్ లలో రిలీజ్ చేయాలని భావించడమే అని అంటున్నారు.'ఆచార్య' చిత్రాన్ని పాన్ ఇండియా వైడ్ విడుదల చేయడానికి నిర్మాతల్లో ఒకరైన రామ్ చరణ్ ప్లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే చిరంజీవి చేసిన 'సైరా నరసింహా రెడ్డి' మూవీని పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేశారు. ఇప్పుడు 'ఆర్.ఆర్.ఆర్' సినిమాతో చెర్రీకి ఎలాగూ నేషనల్ వైడ్ పాపులారిటీ వస్తుంది. అందుకే ఇప్పుడు మెగా వారసుడు ఆ దిశగా ఆలోచన చేస్తున్నారట.నిజానికి అప్పట్లో 'సైరా' సినిమాను పాన్ ఇండియా స్థాయిలో ప్రమోట్ చేయడానికి చిరుకి అన్నుకున్నంత టైమ్ దొరకలేదు. ఇప్పుడు 'ఆచార్య' సినిమా విషయంలో మాత్రం అలాంటి మిస్టేక్ చేయకూడదనే ఉద్దేశంతో చాలా జాగ్రత్తగా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారట. ఇందులో భాగంగా ఏప్రిల్ 1న 'సర్కారు వారి పాట' విడుదల కాకుంటే.. ఆ తేదీకి 'ఆచార్య' సినిమాను తీసుకురావాలని అనుకుంటున్నారట.అలానే ఫిబ్రవరి 4వ తేదీనే పాన్ ఇండియా వైడ్ రిలీజ్ చేసే సాధ్యాసాధ్యాల గురించి డిస్కస్ చేస్తున్నారట. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే. కాగా దేవాదాయ శాఖకు సంబంధించిన కథాంశంగా 'ఆచార్య' చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో చిరంజీవి - రామ్ చరణ్ నక్సలైట్లుగా కూడా కనిపించనున్నారు. చిరు సరసన కాజల్ అగర్వాల్ నటిస్తే.. చరణ్ కు జోడీగా పూజాహెగ్డే సందడి చేయనుంది. ఇప్పటికే 'ఆచార్య' చిత్రం నుంచి విడుదలైన స్పెషల్ పోస్టర్స్ - టీజర్ - సాంగ్స్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. మణిశర్మ ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. తిరు సినిమాటోగ్రఫీ అందించగా.. సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనింగ్ చేశారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



# సాలిడ్ టీఆర్పీ రాబట్టిన లవ్ స్టోరీ..!




నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం లవ్ స్టోరీ. నారాయణ్ దాస్ కే నారంగ్ మరియు పుస్కుర్ రామ్ మోహన్ రావు లు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి సంగీతం పవన్. సీ హెచ్ అందించారు. ఈ చిత్రం సెప్టెంబర్ లో థియేటర్ల లో విడుదల అయ్యి పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. అంతేకాక ఈ చిత్రం థియేటర్ల లో మంచి వసూళ్ళను రాబట్టడం జరిగింది. తాజాగా ఈ చిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. స్టార్ మా లో ప్రసారం అయిన ఈ చిత్రానికి తొలిసారి సాలిడ్ టీఆర్పీ ను రాబట్టడం జరిగింది. ఈ చిత్రం తొలిసారిగా 18.01 ను రాబట్టి బుల్లితెర పై కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. లవ్ డ్రామా గా తెరకెక్కిన ఈ చిత్రం సర్వత్రా పాజిటివ్ రెస్పాన్స్ రాబట్టడం విశేషం.

# జూనియర్ బంగార్రాజులా మెరిసిన చైై



బేబమ్మగా కుర్రాళ్ల గుండెల్లో నిదురపోయింది కృతి శెట్టి. ఉప్పెన సినిమాతో సౌతిండియాలోనే మార్మోగిపోయింది తన పేరు. ఆ తర్వాత వరుసగా పలు చిత్రాకు సంతకాలు చేసింది. ఇందులో బంగార్రాజు క్రేజీ ఆఫర్. నాగచైతన్య సరసన అదిరే ఛాన్స్ దక్కించుకుంది. ఇక కృతితో చైతూ రొమాన్స్ ఏ రేంజులో పండబోతోందో శాంపిల్ వదిలింది టీమ్. తాజాగా లీకైన పోస్టర్లో చైతన్య నిజంగానే జూ.బంగార్రాజునే తలపిస్తున్నాడు. ఊరి పొలిమేరలో రాజు క్వాలిటీస్ అన్నీ అతడిలో ఉన్నాయి. విలేజీ బేబమ్మల్ని ఆటపట్టించే రొమాంటిక్ రోమియోలా కనిపిస్తున్నాడు. అలా పసుపు పచ్చ కోకలో బేబమ్మ కృతి స్టెప్పేస్తుంటే .. మెరుపుల మిరుమిట్ల చౌక్కాయ్ ధరించిన జూ. బంగార్రాజా అదిరే కానుకనే ఇస్తున్నాడు మరి.కృతి పచ్చ బ్లౌజుకి చైతూ రెడ్ షరాయికి బాగానే మ్యాచింగ్ కుదిరింది. అలా పంచె కట్టి దసరా బుల్లోడిని గుర్తు చేస్తున్నాడు చై. మొత్తానికి జంట అదిరింది. స్టెప్పు కుదిరింది. గుండె గుభేల్మంటోంది. బంగార్రాజు ఈ సీజన్ లోనే విడుదలకు దూసుకు రానుంది. నాగార్జున- రమ్యకృష్ణ తదితరులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.కళ్యాణ్ కృష్ణ కురసాల రచన దర్శకత్వంలో తెరకెక్కుతున్న బంగార్రాజు లో నాగచైతన్య -కృతి శెట్టి నడుమ అద్భుతమైన రొమాన్స్ పండడం ఖాయంగా కనిపిస్తోంది. ఇటీవల రిలీజైన లిరికల్ వీడియో వైరల్ గా దూసుకెళ్లడానికి కారణమిదే.

బంగార్రాజు కాన్సెప్టే అదుర్స్:

టైమ్ ట్రావెల్ సినిమాలు చూశాం కానీ.. టైమ్ నే ఎదిరించే హీరో సినిమాల్ని చూడలేదు. అంత స్పీడ్ గా బంగార్రాజును చిత్రీకరిస్తున్నారని సమాచారం. మేకర్స్ సమయంతో పోటీ పడుతున్నారు .. షూటింగ్ లో బిజీ బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే మెజారిటీ పార్ట్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. ఇటీవల రాజమండ్రి.. మైసూర్ లో షూటింగ్ చేశారు. దర్శకుడు కళ్యాణ్ కృష్ణ శరవేగంగా పనిని పూర్తి చేస్తున్నారు. నాగార్జున నటించిన హిట్ చిత్రం సోగ్గాడే చిన్ని నాయనా సీక్వెల్ అయిన ఈ చిత్రంలో నాగార్జున లుక్ సంథింగ్ హాట్ గా కనిపిస్తోంది. మనం లాంటి క్లాసిక్ తర్వాత నాగార్జున-నాగచైతన్య కాంబినేషన్ రిపీటవుతుండడంతో అక్కినేని అభిమానులు ఎంతో ఎగ్జయిటింగ్ గా ఉన్నారు. తెరపై మరోసారి ఆ ఇద్దరి నడుమా సన్నివేశాలు ఏ రేంజులో పండనున్నాయో చూడాలన్న ఆసక్తి ఉంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com